# వడ్డించేవా మనవాళ్ల కథలు*

1

## మనిషికో సరిపడు చొక్కా కథ!

కె.వి.యస్.శర్మ



### ఉపోద్ఘాతం

వడ్డించేవాడు మనవాడైతే మనకి చాలా బాగుంటుంది. కాని వాడికే పాపం ఏమంత బాగుండదు. ఇతర్లకేమాత్రం అనుమానం రాకుండా వాడు తనవాళ్లకి వడ్డించ గలగడం ఒక పెద్ద గండం గడిచి గట్టెక్కడం. ఉపేంద్రుడు దానవాధములకనుమానం కలుగకుండా తనవాళ్లైన ఇంద్రాదులకు మాత్రమే అమృతం వడ్డించటానికిగాను నడుముకి చీరకట్టుకున్నాడు. దానితో నానాపాట్లు పడి భరతనాట్యం చేసాడు. అయితే దేవతలకి చీమ కుట్టినట్టుగా కూడా లేదు వడ్డించేవాడు కదా అని ధీమాతో పంక్తులు దీరి కూర్చున్నారు. ఇంతకూ చెప్పొచ్చిందేమిటంటే తినేవాడికే బాధా లేదు. వడ్డించేవాడిదే తలకాయ నొప్పంతాను

ఎవరైనా వెంకట్రమణకేమిటి! వాళ్లమామ బిగ్ షాట్. వాళ్ల మామ తల్చుకుంటే వెంకట్రమణకుద్యోగం నిమిషంలో పరిగెత్తుకొస్తుంది అని అనుకున్నా, అన్నా వాళ్లు అమాయకుల జాతికి చెందుతారు. అల్లా అంటే వెంకట్రమణ వాళ్ల మామ బిగ్‌షాట్ కాదని కాదు. వెంకట్రమణకుద్యోగం రాదనీ కాదు. కాని నిముషంలో పరిగెత్తుకొస్తుందని అనుకోడం, అనడం వాళ్లని అమాయకులుగా పట్టిస్తాయి. వాళ్లకి అవినీతి–ఆపుదలశాఖ గురించి, పార్లమెంటులో పొరుగింటి పప్పుదనం చూస్తే గిట్టని ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నల గురించి ఏమాత్రం తెలియదని, తెలిసిన వాళ్లకి తెలిసిపోతుంది.

తనవాడికిచ్చుకునే ప్రతి ఉద్యోగం వెనకాతల మన వాళ్లు నడిపే పెద్ద కథ కమామీషూ ఉంటాయి. టెస్టు మాచ్ ముందర పిచ్‌ను ఒదును చేసినంత పకడ్బందీగా నేల చదును చేయటం ఉంటుంది. శ్రీకృష్ణ భగవానుడు తల్చుకుంటే పాండవులకో కొత్త రాజ్యం సృష్టించడమో రాత్రికి రాత్రికి మీ ఆయువు తగ్గించేసాను అంటూ కౌరవుల్ని చంపేయుడమో చెయ్యలేక పోయేవాడా? కాని పాండవులకి రాజ్యం ఎందుకు రావాలి అన్న విషయం మీద సర్వకాల సర్వజన సమ్మతంగా వో పెద్ద ఫైలు బిల్డప్ చేశాడు. దాన్ని వ్యాసుడు భారత మనే పుస్తకంలో ఏర్పాటుగా సద్దాడు. కృష్ణ భగవానుడు వాడినదానికి అందరు రాజనీతి అని పేరుపెట్టి గౌరవించటం నేర్చుకున్నారు.

ఇప్పుడు ఇప్పించటానికి రాజ్యాలు లేవు. ఉద్యోగాలున్నాయి. ఆ ఉద్యోగాల్ని అయిన వాళ్లకిప్పించడాన్ని ఉద్యోగ నీతందాం. ఉద్యోగనీతిజ్ఞులు మొదటి తరగతి రైలు పెట్టెల్లోను, వాళ్ల ఇళ్లల్లోను నక్షత్రాల హోటళ్లలోను తెల్లగుర్రం మీద సల్ల పీరుడు దౌడు తీసే టప్పుడు తమ తమ అనుభవాల్ని కలబోసుకుని పుంజు తోకలు చేసుకుంటారుట. అల్లా అని, వెళ్లిన వాళ్లు విని నాతో చెప్పగా నేను విని మీతో మనవి చేసుకుంటున్నాను.

### మనవి

అయ్యా! ఉద్యోగ నీతిజ్ఞుడుగారూ! మీరు చాలా గొప్పవారు. అల్లా మీకు సర్టిఫికేటివ్వటానికి నేను తగను. కాని గాంధి బాబా! మువ్వగొప్పవాడివిస్మీ! అంటూ ఆయన భుజాన్నే తట్టినే దేశంలో పుట్టిన అలవాటు కొద్దీ అంటున్నాను.

మీరు, తెలుగు సినిమాల్లో మాంత్రికుడి మాయాజాలంలాంటి ఎన్ని ఇబ్బందులెదురైనా కాంతారావు లాగా అన్ని కష్టాలకి వోర్చి మీరనుకున్నది సాధిస్తారు. మీరెవరికైనా ఉద్యోగం వేయించదల్చుకుంటే ఎట్టి క్లిష్ట సమయాల్లోను ధైర్యం కోల్పోరు. భర్తృహరి ఆరంభింపరు. అంటూ చెప్పిన పద్యంలో ప్రారబ్ధార్థము నుజ్జగింపరి మనుష్యులకి మిమ్మల్ని ఉదాహరణగా తెలుగు మేష్టారు చెప్పవచ్చు.

మీరు చేర దల్చుకున్న లక్ష్యం వైపు మీ ముక్కు[illegible] తిప్పుకుని ఆ వైపు ముక్కుకు సూటిగా వెళ్లగలసామర్థ్యం మీకుంది పైగా మీరు మొహమాటస్తులు. ఎవరికైనా మీవాళ్లకి ఉద్యోగం వేయిస్తానని మాటిస్తే మీరు మాటెయ్యడానికి [illegible] మొహమాట పడ్తారు..

మీరంటే, నాకు అందరిలా [illegible] ఎనలేని గౌరవం. మీకొక అభివాదనసంపుటం పెట్టడానికి వెయవేయుదు. ఈ రచన చంద్రుడికో నూలుపోగు. అంతేగాని ఇందుకు భుజాలు తడుముకోవాలని ఉద్దేశించి వ్రాసింది కాదు. ఈ విషయం గుర్తించ మని మామనవి. — రచయిత.

▣ కొందరికి షాపుల్లో అమ్మే చొక్కాలు సరిపోవు. అప్పుడు వాళ్లు తెలిసిన దర్జీ వాడి [illegible]కెళ్లి కొలతలిచ్చి చొక్కాలు కుట్టించుకుంటారు. ఒకొక్క

జ్ఞాపకముంచుకొనుడు


కృష్ణవేణి ఇంకు

ఇండియాలో వ్యాపారసరళిని, శాస్త్రీయ పద్ధతిని ప్రప్రథమమున తయారుకాబడిన ఇంకు




Selling Agents
NATIONAL PRODUCTS SYNDICATE
292 T H. Road, MADRAS-81

వాయిదాల చెల్లింపుపై ట్రాన్‌సిస్టరు



వెల రు. 165/- (గ్యారంటీతో), నెలకు రు. 5/- వంతున చెల్లించి, 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. ప్రతి గ్రామానికి పట్టణమునకు పంపగలము. వివరములకు నేడే వ్రాయండి

SHEBA SALES (23)
Roop Nagar, Delhi-7.

తెల్లవెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు కాని మా "కేశ్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలేవచ్చును. ఈ ఆయిల్ వ్యాపకశక్తి కంటిచూపువృద్ధి పరచును, లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. వెల రు. 10/—

Western India Co., (S N.)
P.O. Katri Sarai (Gaya)

# వడ్డించే మనవాళ్ళ కదలు

వ్వుడు తెలియనివాడి దగ్గరకు కూడా వెళ్తారు. అప్పుడు ఆ పెద్దమనిషి ఈ మనిషికి సరిపడే చాక్రీ తయారు చేస్తాడు. అల్లాగే కొందరు ఘటికులు దరఖాస్తులు కావాలంటూ వచ్చే ఏ ప్రకటనకీ సరిపడరు. అల్లాంటప్పుడు వాళ్ళు తమకు తెలిసిన వడ్డించేవాడి దగ్గరకు వెళ్ళి తమ కొలతలతో వో ఉద్యోగానికి ఎడ్వర్టైజ్ చేయించమని అడుగుతారు. ఆపైన ఆ ఉద్యోగంలో చక్కగా అమరుతారు. సరిగ్గా వెంకట్రమణ విషయంలో ఇల్లాగే జరిగింది.

వో రోజున చౌదరి రాత్రి పుచ్చుకున్న మందుకి పొద్దున్న హేంగోవర్‌తో బాధ పడుతున్నాడు. ఆయన అప్పటికే చన్నీళ్ళ స్నానంచేసి వెంకటేశ్వర సుప్రభాతం బిగ్గరగా చదివి కాఫీ పుచ్చుకున్నాడు. అయినా తలనొప్పి తగ్గలేదు. ఆయన తలనొప్పి సంగతి ఇంట్లో వాళ్ళతో కూడా చెప్పలేడు. ఆయన కల్లాంటి వ్యసనాలున్నాయని చెప్పే ఆయనతో చాటుగా సీసాలు ఖాళీచేసే స్నేహితులు తప్ప ఎవరూ నమ్మరు. ఆయన ఏం తిన్నా ఒళ్ళో ఎముకలు మెసుకు కరగడు. అందరికీ కనిపించేవి ఆయన నుదుట బొట్లు పూజలూను. అందుకని ఆయన పేరు ఎస్. చౌదరి అయినా నిప్పుచౌదరి అంటారు. ఆయన తలకాయ ఎల్లాగో నొప్పిగా ఉంది కదా అని భవాన్స్ జర్నల్ చదువుతున్నాడు. అప్పుడు వాళ్ళ పెద్దమ్మాయి వచ్చి 'నాన్నా! నీ కోసమో ఆడమనిషి వచ్చింది' అంది.

'ఛ! నాకోసం అయ్యుండదు. మీ అమ్మతో చెప్పు' అన్నాడాయన విసుగ్గా.

'కాదు నాన్నా! ఆ అమ్మాయి నీకోసమే వచ్చింది. నీ ఆఫీసు గదిలో కూర్చోపెట్టా!...నాన్నా మరే ఆ అమ్మాయే తాటిముంజల వాసనేస్తోంది' అంది.

ఆయనకి '...కాదు కదా!' అనిపించింది అందుకని వెంటనే పెద్దమనుషులు సినిమాలో గోపీనాథ శాస్త్రిలాగా ఇప్పటి సినిమాలో గుమ్మడిలాగా మొహం ముడేసి 'ఊహ్! లోపలికి పో' అని గంభీరంగా ఆఫీసుగదిలోకి నడిచాడు.

అక్కడ కళ్ళచుట్టూ నల్లనిచార వంటిమీద నల్లనిచీరకల నల్లటి స్త్రీ కుర్చీకి నిండుగా కనిపించింది. చౌదరిని చూడగానే లేచి నిలబడి కులికి, 'మాయయ్యగారికి మీదీమద్ది దయ కల్గడం లేదు. అందుకని నేనే వో పరి దర్శనం చేసుకుందామని బయల్దేరి కొచ్చాను!' అంటూ సంభాషణకు దిగింది.

ఆ మనిషిని చూస్తుంటే, ఆ మాటలు వింటుంటే ఆయనకి వాళ్ళ గుండెల్లో రాండోళ్ళు మోగుతున్నాయి. అవేగుండెల్లో అల్లాంటి పరిస్థితుల్లోనే ఆయన తాటి వ్రుదు కేంపు కెళ్ళిన వానరోజుల్లో తంత్రులు స్పందించాయి. దానికాయన ఆ ఊళ్ళో తాగిన తాటికల్లు కారణం అవొచ్చు. ఏది ఎల్లా అయినా ఇక్కడ ఈరోజు తనకి మతి స్థిమితం తప్పొచ్చు ననిపించింది ఆయనకి. కాని ఆయనకి గాంభీర్యం చాటున భయాల్ని వ్యసనాల్ని దాచుకోడం బాగావచ్చు. అల్లా దాచుకుని 'నువ్వొచ్చిన పనేమిటని' కళ్ళతోనే ప్రశ్నించాడు.

అప్పుడా ఆడశాల్తి 'తామరికి తెల్దా బాబు మాతమ్ముడెంకట్రవనిసయం. అతను తాగుబోతెదవైనాడు. అడ్డాపారంలో పెడ్తారంటే దుకాణంలోద తాగుడే పట్టించేత్తాడని బయమైపోతోంది. అందుకని ఆ తాగుబోతెదవకి గవర్మెంటుద్దేగం గని లాబం లేదనిపించి మీ కాళ్ళదగ్గరకు పొచ్చాను బాబూ!' అని మొరపెట్టుకుంది. 'మీకారు డిపోలో మీకాళ్ళ దగ్గరాడికో ఉద్దేగం పారేయండి బాబూ!' అంటూ కోరింది. అందులో వది ఆయన శక్తికి మించిన పని కాదన్న గుర్తింపువుంది. తాగుబోతు వెధవలకి గవర్నమెంటుద్యోగాలే సరియైన వన్న అభిప్రాయం ఉంది. 'ఉదాహరణకి నీ విషయం తీసుకో' అన్న ఎత్తిపొడుపుంది. చౌదరికి సాటి తాగుబోతుమీద సానుభూతుండక పోతుందా అన్న ధీమా వుంది. చౌదరి గొంతుకలో పచ్చి వెలక్కాయ పడింది. పొరపాట్లు చెయ్యగనే సరిపోదు. జరిమానా చెల్లించుకోక తప్పదు! ఇది ఆఫీసులో ఆయన అమలు పరిచే సూత్రమే!

'హెడ్‌క్వార్టర్సు నుంచి తాటిపర్రు కేంపు కెళ్ళినప్పుడోసారి ఆయన బట్టలతో పాటు కాసాలు సర్దుకోడం మర్చిపోయాడు, పైగా వాన పట్టుకుంది. అప్పుడాయన చేసేందుకేమిలేక ఎవరూ గుర్తుపట్టకుండా తలపాగా చుట్టుకుని కల్లు పాకకేసి నడిచాడు. ఈ తలపాగా టెక్నిక్ ఆయన కాకినాడలో చదువుకునే రోజుల్లో నేర్చుకున్నాడు. అప్పుడాయన మొదటిసారిగా వెంకట్రమణకి అక్కైన పార్వతమ్మని చూశాడు. ఊళ్ళోవాళ్ళు అప్పటికే తప్పతాగి ఇంటికి పోయారు. పార్వతమ్మ దుకాణం కట్టేయబోతుంటే చౌదరి వెళ్ళాడు. వాట్ 69, జానీ వాకర్‌కి నిలబడ్డ పెద్దమనిషి దేశీ క్వార్టర్‌కి రెండు రూపాయల్లో బోర్లా పడ్డాడు. 'ఏంటి అలవాటు లేదా?' అని అడిగింది పార్వతమ్మ. లేదని తలూపాడు చౌదరి. 'బుజ్జినాయన' అంటూ అక్కున జేర్చుకుంది. వానరాత్రి ఆ వెచ్చదనానికి చౌదరి కరిగిపోయాడు. దాంతోపాటు గాంభీర్యం కరిగిపోయి తనెవరో పార్వతమ్మకి చెప్పాడు. పార్వతమ్మ వెలయాలు కాకపోయినా ఇలాంటి పరిస్థితులామెకి కొత్త కాదు. కాని ఆరోజు మరపురాని రోజు ఆమెకి. వచ్చినవాడు పెద్ద ఆఫీసరు. ఆ రాత్రి ఆయన తాటిపర్రులో ఉన్నన్ని రోజులూ వానపడుతూనే ఉంది.

ఇప్పుడు చౌదరి ముందు నిలబడ్డ ఆమె సాక్షాత్తు పార్వతమ్మ. ఆ మనిషి ఆయన పరువు బజార్లో తలుచుకుంటే పెట్టగలదు. అందులోను, ఆయన నిప్పులాంటి మనిషి అని అందరూ నమ్మే బజార్లో. కాని ఆమెకా ఆలోచన రాలేదు. ఎందుకంటే ఆమె అంతవరకు పరువు కోసం పాకులాడే మనుషుల్ని చూడలేదు. ఆ పల్లెటూళ్ళో ఎవరేపనిచేసినా పబ్లిగ్గా చేస్తారు. కాని చౌదరి భయం చౌదరిది. ఆయన జీవితంలో ప్రమాదానికి ఆస్కారం ఇవ్వడు.

ఆఖరికి 'ఏం చదువుకున్నాడు?' అని ధైర్యం పుంజుకుని ప్రశ్నించారు.

'అయిదు గట్టెక్కి ఆరు నముపుతూ మానేసాడు. తాగిబళ్ళో నిద్రోతుంటే ఆళ్ళే రావద్దన్నారు' అని నిజం చెప్పింది.

'మరి మా డిపోలో ఉద్యోగానికి చదువు...' అంటూ మాట పూర్తి చేయబోతున్న చౌదరిని పూర్తి చేయనీయకుండా,


'చదువు లేకపోతే ఏంటండి? ఆడికి కార్లగురించి తెలిసిందేదు. ఆడికి రాత్రిళ్ళు ఇంటిపట్టునుండే అలవాటు లేదేమో కార్ల గురించి బాగా తెల్సండి. ఆడు రోజూ కార్లడ్రైవర్ల గురించి కండక్టర్ల గురించి కధలు చెప్పి నవ్వుతుంటాడు.' అంది పార్వతమ్మ.

'ఈసారేదైనా ఖాళీవస్తే చూస్తాలే' అన్నాడు చౌదరి.

తన తమ్ముడిపేరు తాటికల్లెం కంట్రమణని చెప్పి సెలవు తీసుకుంది.

పార్వతమ్మ సెలవు తీసుకున్న కొద్ది రోజులకి తాటిపర్రు సెక్షన్లో బస్సులు చెకింగ్‌చేసే ఉద్యోగం కాళీగా ఉన్నట్టు చౌదరికి వాళ్ళ ఆఫీసువాళ్ళు తెలియబర్చారు. చౌదరికింద పనిచేసే శర్మ ఈ విషయాలు చూసుకుంటాడు. శర్మకి చౌదరికి ప్రాణస్నేహం లేదు కాని పానస్నేహం ఉంది. శర్మ మరీ చిన్న ఆఫీసరు కాదు. చౌదరి తరువాతివాడు. అందుకని శర్మతో చౌదరి పానస్నేహం చేశాడు. అందుకని చౌదరి శర్మని చనువుగా పిల్చి తాటికల్లు వెంకట్రమణ అనే చిన్నవాడు తాటిపర్రు నివాసి అనీ అతగాడు తన అత్తవారింట్లో నమ్మకంగా పనిచేసే పాలేరు మేనల్లుడనీ అందుకని తను వెంకట్రమణ కుద్యోగం వేయిస్తే ఆ నౌకరు పాలేరు మరింత నమ్మకంగా పని చేస్తాడని, వేయించకపోతే పాలేరు పని చేయడనీ, అప్పుడు తన భార్యకి తనమీద కోపం వస్తుందనీ, అది తనకిష్టం లేదనీ, అందుకని ఆ ఉద్యోగం వెంకట్రమణ కొచ్చేలాగా చూడమని చెప్పాడు.

శర్మ ఈ కథంతా నమ్మినట్టు కనిపించాడు. చౌదరికి తాటిపర్రు కేంపులో దొరికే ఆనందం ఏదో శర్మ ఊహించకపోలేదు, కాని తెలివైనవాడు కనుక చౌదరి చెప్పింది అక్షరాల నమ్మినట్టు కన్పించాడు. చౌదరి ఆయేడు అతనిమీద వ్రాయబోయే కాన్ఫిడెన్షియల్ రిపోర్టు మీద శర్మ భవిష్యత్తు ఆధారపడి వుంది. అందుకని శర్మ చౌదరికోసం ఏమైనా చేస్తాడు; చౌదరి తాలూకు పిల్లల్ని ఆడించటంతో సహా. అందుచేత 'మీరంత చెప్పాలా! ఇది నా స్వంతపనిలా చేస్తాను' అంటూ ఊ ఇదైపోయాడు. ఈపని ఈయనికి నేను చేస్తే రేపు ఈయన నాకు సన్నిహితుడవుతాడు. అవకపోయినా ఆయన తలపాగ తన చేతిలో ఉంటుంది, అని ఆలోచించాడు శర్మ. నోటిమాటను బుజువు చేయడం కష్టమని ఏదన్నా బెడిసిగొడితే నష్టపోయేవాడు శర్మ అని చౌదరి ఆలోచించాడు. ఆయనకి ఇతర్ల చేతుల్తో నిప్పులోంచి జీడిపిక్కలేరించటం మహా ఇష్టం. శర్మ వెంకట్రమణ గురించి అన్ని వివరాలు సేక



ించాడు!

# పడించే మనవాళ్ల కథలు

వో శుభముహూర్తాన పెద్దగుమాస్తా రాజు ఎడ్వర్టయిజ్‌మెంటుకి డ్రాఫ్టు వ్రాయించి తీసుకొచ్చాడు దాన్ని చూస్తూనే శర్మ అగ్గిమీద గుగ్గిలం అయ్యాడు. 'ఎవడయ్యా డ్రాఫ్టు రాసిన కవి! ఇవో డ్రైలాగులా! నే చెప్తా రాసుకో' అంటూ కెకలేసే అగ్రశ్రేణి సినిమానటుడి లాగా 'ఎవడయ్యా ఈ డ్రాఫ్టు రాసింది. అడ్డమైనవాళ్ల చేత రాయించొద్దని నీకెన్ని సార్లు చెప్పాను. నీకు బుద్ధుండదూ' అని శర్మ కెకలు వేశాడు. రాజు 'ఆయ్' అన్నాడు. శర్మకి రాజులో నచ్చే విషయాల్లో ఇదొకటి. ఎదురించడు. డ్రాఫ్టులో తప్పులేం లేవు. ఆ విషయం శర్మకీ తెలుసు రాజుకీ తెలుసు మామూలుగా అయితే ప్రకటన అల్లాగే ఉంటుంది. అల్లా వుండకపోతే శర్మ కేకలేస్తాడు. అయితే రాజు తెలివైనవాడు. తనకీ, ప్రమోషన్‌కి మధ్య పొరపానికి చోటీయడు. శర్మకి రాజులో నచ్చే మరో విషయం ఇది.


'నే చెప్తా రాసుకో' అంటూ శర్మ మొదలు పెట్టాడు. 'తాటిపర్రు సెక్షనులో చెకింగ్ చేయుటకు ఇంతవరుకు మా శాఖలో పనిచేయని బాధ్యత తెల్సిన మనిషి కావలెను ...'ఇంతవరుకు మా శాఖలో పనిచేయని అని ఎందుకన్నానో తెలాస?' శర్మ రాజు నడిగాడు. 'తెలియదండె' అన్నాడు రాజు శర్మకి రాజులో నచ్చేవిషయం ఇదొకటి. శర్మ చెప్ప దల్చుకున్న ఏ విషయాన్ని నాకు ముందరె తెల్పంటూ రాజు కత్తిరించడు.

'మన శాఖలో పనిచేసే వాళ్లయితే వాళ్ళకి కండక్టర్లు డ్రైవర్లు ఫ్రెండ్సయ్యుంటారు. అల్లాంటివాళ్లేం చెకింగ్ చేస్తారు? దొంగలు దొంగలు చేరి ఊళ్ళు పంచుకోడం తప్పించి' నిజమేనన్నట్టు రాజు తలూపాడు. 'రాసుకో! ఆ వ్యక్తి తాటిపర్రు నివాసి అయ్యుండవలెను ... ఎందుకో తెల్సా ఆ ఊరివాడే అయితే తను సరిగ్గా డ్యూటీ చెయ్యకపోతే బాధపడేది తన వూరివాళ్లే కనుక, వాళ్ళు బాధపడితే ఇతన్ని జాడించిగాని వదిలిపెట్టరు. కనుక డ్యూటి సరిగ్గా చేస్తాడు.' 'మరేనండోయ్' అన్న ముద్ర వహించాడు రాజు.

'వయస్సు ఇరవైకి తక్కువ ఇరవై ఒకటికి ఎక్కువా కారాదు... ఎక్కువైతె గవర్నమెంటుద్యోగాలకి తీసుకోడానికి వీల్లేదు కదా! తక్కువైతే మెట్యూరిటీ ఉండదు—రాసుకో! మనిషి చూచుటకు గంభీరంగా నుండవలెను...అంటే అతను చూడ్డానికి తాగుబోతుకళ్ళలా ఎర్రటి నిప్పులాంటి కళ్లతో భయంకరంగా ఉండాలన్నమాట అతన్ని చూస్తూనే కండక్టర్లు జారుకోవాలి.'

---

## రంగులరాట్నం




గ్రీకు పురాణాల్లో హైడ్రా అనే రాక్షస జీవి ఉండేది. దానికి తొమ్మిది తలలు. రావణాసురుడుకన్నా ఒకటి తక్కువ. ఈ రాక్షసిని హెర్క్యులస్ చంపుతాడు. అలాటి రాక్షసి పేరుని ఒక జీవికి అన్యాయంగా పెట్టారు. హైడ్రా అని పిలిచే ఈ జీవి చిన్నదయినా కంటికి కనబడుతుంది. అంగుళంలో ఏదో వంతు ఉంటుంది. స్తంభాకారంగా ఉంటుంది. ఒక చివర గడ్డి పరక్కో, చెట్టు కాడకో అతికి ఉంటుంది— తాత్కాలికంగా. రెండోచివర దాని నోరు ఉంటుంది. దాని నోటి చుట్టూ 5—6 టెంటికిళ్లు ఉంటాయి.

హైడ్రాకి సాగేగుణం ఎక్కువ, బాగా సాగితే అర అంగుళం వరకూ వుంటుంది. శరీరంమీద— టెంటికిళ్లమీద ఎక్కువగా— కొన్ని విషావయవాలు ఉంటాయి. తొప్పలు మాదిరిగా విషంతో నిండిఉంటాయి. వాటికి మీట [Trigger] మాదిరిగా ఒక [illegible] ఉంటుంది. ఏ జీవి అయినా దానికి తాకితే కాప్సూలు పగిలి ఒకకంచీ బయటకు వచ్చి ఆ జీవిశరీరంలోకి విషాన్ని ప్రవేశపెడుతుంది టెంటికిళ్లు ఈ దురదృష్ట జీవిని పట్టి నోటిలోకి తోసి వేస్తాయి. జీర్ణమవగా మిగతా పదార్థాన్ని నోటిద్వారానే బయటకు పంపి వేస్తుంది. ఆకలి ఉంటే గాని హైడ్రా తినదట.

హైడ్రా స్థాన చలనం చిత్రంగా, రకరకాలుగా జరుగుతుంది. ముఖ్యంగా గొంగళిలాగా లూపులు వేసుకుంటూ గాని లేదా సర్కసులో మాదిరిగా పల్టీలు కొట్టుకుంటూ గాని పోతుంది.

హైడ్రాలాటివాటిని పూర్వ కాలములో వృక్ష జంతువులు అనే వారు. చెట్లలాగే ఉండడమే దీనికి కారణం. కాని ఇవి పూర్తిగా జంతువులే. సంతానోత్పత్తి లైంగికపద్ధతిలోను, అలైంగిక పద్ధతిలోనూ, జరుగుతుంది. మగ ఆడ విభేదమే లేకుండా రెండు రకాల లింగ కణాలు ఉత్పత్తి చెయ్యగల్గేవి, కూడా హైడ్రాలున్నాయి. హైడ్రా శరీరం నుంచి, మొక్కలకు వచ్చినట్లుగా శాఖలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ఎదిగి అన్ని లక్షణాలు ఏర్పరుచుకుని విడిపోయి స్వతంత్రంగా జీవిస్తాయి. ఒక్కొక్కసారి రెండు మూడు పిల్లలు— మొగ్గలు— కూడా యిలా ఏర్పడతాయి. ఇంకా కొన్ని సందర్భాలలో మొగ్గలు ఎదిగి విడిపోక ముందే దానికి పిల్ల మొగ్గ ఏర్పడుతుంది. ఇలా మనమలు, ముని మనములు కూడా ఏర్పడి అతికి ఉంటాయి చెట్టులాగే ఉంటుంది. కొంతకాలానికి విడి పోతాయి. హైడ్రాకు పునర్నిర్మాణ శక్తి కూడా అధికం. కొన్ని ఖండాలుగా చేసి వదిలితే వేటికవి ఎదుగుతాయి.

—జమ్మి కోనేటిరావు

రాజా చిన్న చిరునవ్వు అభినయం పెట్టాడు అది శర్మ వేసిన జోక్‌కిలాగా శర్మకి కనిపించింది. కాని అసలు రాజా తాగుబోతని కళ్ళు తెరుస్తేగా అవి నిప్పుల్లా ఎర్రగా ఉండటానికి, అని మనసులో అనుకున్నాడు. కాని తెలివైన రాజా ఇల్లాంటి విషయాలు బయటకనడు

'చెప్తా రాసుకో! బస్సు ప్రయాణాల్లో విచిత్రమైన అనుభవం కలిగి యుండవలెను...అంటే బస్సులో జరిగే అన్ని ట్రిక్కులు తెలిసినవాడై ఉండా లన్నమాట...పొడుగు నూట అరవై అయిదు సెంటీమీటర్లకి తక్కువ, నూట డెబ్బై సెంటీమీటర్లకెక్కువ కారాదు.... మనిషి గంభీరంగా ఉండాలన్నానా అందు కని పొడుగు కనీసం నూటఅరవై అయిదు సెంటీమీటర్ లైనా ఉండాలి, మరీ పొడుగైతే అతను చెకింగ్ చేస్తున్నప్పుడు తలటాపుకి తగుల్తూ ఇబ్బందిగా ఉంటుంది. అప్పుడు మనస్సు పెట్టి పనిచేయ లేడు...కనీసం అయిదోతరగతి చదివి యుండవలెను...ఆమాత్రం చదువు లేక పోతే ఎల్లా!...పెద్ద చదువు అనర్హతగా పరిగణింపబడదు ... మరక్కా తప్పింది అయిదు. అందుకని వియ్యే అప్లై చేసినా వాళ్ళు అయిదోక్లాసు పాస్ అయ్యారా లేదా అనే మతం చూడాలి' అని శర్మ జోక్ వేసాడు. రాజా నిర్మొహ మాటంగా నవ్వాడు.

ఆపైన తాటికల్లు వెంకట్రమణ, ఇంటర్వ్యూలో అడగబడిన ప్రశ్నలన్నీ అంటే తాటిచెట్రు రూట్లో ఏబస్సెక్కడ ఎంతసేపు ఆగుతుంది, కండక్టర్లు డబ్బు చేసుకునే అయిదు విధాలు మొదలుగాగల ప్రశ్నలకి మిగిలిన వాళ్ళందరికంటే బాగా జవాబు చెప్పాడు. అతడి పొడుగు నూట అరవై ఎనిమిది సెంటీమీటర్లు. అతడి కళ్ళు భయంకరంగా ఎర్రగా తాగుబోతు కళ్ళలా ఉన్నాయి. ఉద్యోగం ఇచ్చారు ఇచ్చినవాళ్ళలో చౌదరి లేదు. ఆయన సెలవు పెట్టాడు. ...అయితే పై అధి కార్లకి శర్మగురించి, రాజు గురించి మంచి రిపోర్ట్లు వెళ్ళాయి.

(పైవారం: [illegible])


# శ్రీ మదాంధ్ర మహాభారతము

## సంశోధిత ముద్రణము

ఆంధ్ర కవిత్వమునకు ఓంకారప్రాయమై 21 వేలకు మించిన గద్యపద్యములుగల ఆంధ్ర మహాభారతమును తాళపత్రప్రతులతోను పూర్వ ముద్రణములతోడను, సమ్యక్పరిశీలనము గావించి, బహుపాఠ సమన్వితముగ, బృహత్పీఠికతో ఉస్మానియా విశ్వవిద్యాలయము వారిచే ప్రచురింపబడుచున్నది.

విక్రయమునకు సిద్ధముగా నున్న సంపుటములు:

1. ఆదిసభాపర్వములు
2. అరణ్యపర్వము
3. విరాటోద్యోగపర్వములు
4. భీష్మద్రోణపర్వములు

మరియు 4 సంపుటములలో గ్రంథము పూర్తి యగును.

మూల్యము: ఎనిమిది వందల పుటలు, చక్కని కాలికో బైండుగల ఒక్కొక్క ప్రతి వెల రూ. 15 మాత్రమే.

చందాదారులు: నూరు రూపాయలు అంతకు మించియు విరాళము ఇచ్చు [illegible], సంస్థలును, చందాదారులుగ పరిగణింపబడుదురు. వారికి 8 సంపుటములను [illegible] చేయబడును.

విడిగా ప్రతులు కొనువారికి, సంస్థలకు వ్యాపారస్థులకును, [illegible] తగ్గింపు ధర ప్యాకింగు పోస్టేజి [illegible].

ప్రతులకు:

ఎస్టేట్ ఆఫీసరు,
ఆంధ్రమహా భారత ప్రాజెక్టు,
ఉస్మానియా విశ్వవిద్యాలయము,
హైదరాబాద్—7. సికింద్రాబాద్ డివిజను.

ఖండవల్లి లక్ష్మీరంజనము
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు



# మూత్రము తరచుగా విసర్జిస్తున్నారా?

ఈ వ్యాధిచే బాధపడువారు అధిక ఆకలి, దాహము పొందుదురు. శరీరమంతా పోట్లుగా నుండును. శారీరక మానసిక బలహీనం పొందుతూ, దినదినమునకు తూకం తగ్గుతూ వుండెదరు. దురదలు, చర్మవ్యాధులు మందమైన లివరు, బలహీనమైన మూత్రపిండములు, సరిగా పనిచేయని మూత్ర కోశములతో బాధపడు చుందురు. ఈ వ్యాధిని ఇలాగే నిర్లక్ష్యం చేసినచో కీళ్ల నొప్పులు చూపు మాంద్యము, మైకము, అతి మూత్రము, రాచపుండ్లు, శారీరక మానసిక శక్తిలోపము, ఆలసట మొదలైన వ్యాధులు కలుగగలవు.

"యూరిటోన్ బిళ్ళలు" ప్రాచీన కాలమునుండి ప్రఖ్యాతి చెందిన యునాని వైద్య విధానముల అపూర్వమైన వనమూలికలు, ఔషధులతోను, కషాయములతోను, శాస్త్రీయముగా తయారైన బిళ్ళలు ఈ వ్యాధిని నిర్మూలించగలవు.

"యూరిటోన్ బిళ్లలు" వేనకువేలు ఉపయోగించి, బాగుపడి, మరణ ద్వారమునుండి రక్షింపబడి నారు. ఈ మందు వాడడం ప్రారంభించిన కొద్ది దినములకే తరచు మూత్రవిసర్జన ఆగిపోయి, సగభాగము జబ్బు నయమైనట్లే అనిపించును.

"యూరిటోన్" పొదుపైనది. నిరపాయమైనది. సులభంగా తీసికోవచ్చును. ప్రత్యేక ఆహార నియమాలు లేవు. సామాన్య ఆరోగ్యము కలవారుకూడా ఈ మందులో శక్తినిచ్చే గుణము గలదు గాన, వాడ వచ్చును వివరముల క్యాటలాగుకు వ్రాయండి. ఉచితంగా పంపెదము.

ధర: 40 బిళ్ళలుగల సిసా రు. 10/— మాత్రమే. ప్యాకింగు అండ్ పోస్టేజ్ రు. 2అదనం. ఒకేదఫా 2 లేక అంతకు ఎక్కువ సీసాలకు ఆర్డరు పంపువారికి పోస్టేజీ ఉచితం.

**BARRYS REMEDIES LABORATORIES, (A.P.M.)**
**G. P. O. Box No. 874, CALCUTTA.**

# వడ్డించవే మనవాళ్ళ కథలు

## 2

## కడివెడు ఖరముపాలు కథ

కె. వి. యస్. శర్మ



అన్ని వేళల్లోను గంపెడు గంగిగోవు పాలు కడివెడు ఖరముపాలుకన్నా మేలని ఒకరత్నం గంపెడు గులకరాళ్ళ కంటె మేలని అనలేం. ఎందుకైనా కొట్టదల్చుకున్నప్పుడు చేతిలో ఒకరత్నం ఉండటం కంటే పక్కన వో గంపెడు గులక రాళ్ళుంటే ఒకటితప్పినా మరొకటి తగుల్తుంది. రుచికి గంపెడు గంగిగోవు పాలు బాగున్నా ఆకలితో అలమటిస్తున్న వాడికి కడివెడు ఖరముపాలే నయం. న్యాయార్జితమైన రూపాయికంటె నల్లధనం వెయ్యిబరువుగా ఉంటుంది. ఇప్పుడు ప్రపంచంఅంతా పాయింట్ల పద్ధతిలో ప్రతిదానికి విలువలు కడుతున్నారు. ప్రపంచ కన్యపోటీలో మూతికిన్ని పాయింట్లు ముక్కుకిన్ని పాయింట్లు అని నిర్ణయించి దానిప్రకారం విజేతను నిర్ణయిస్తారు. అల్లా ఎక్కువ మార్కులు తెచ్చుకుని ఎన్నికైన కన్యబొమ్మలు న్యూస్‌పేపర్లో చూసి మన పక్కవీధిలోఉన్న మన పదమూడో నంబరు - అంతకన్నా బాగుంటుందని మీరు నేను అనుకుంటాము కాని దానివల్ల ఎన్నికైన అమ్మాయికేం పోదు. అల్లాగే పాలవిషయం తీసుకోండి. రుచికి అయిదు మార్కులు, లీటరుకి అయిదుమార్కులు అనుకోండి. అప్పుడు గరిటెడు గంగిగోవుపాలకి 6 మార్కులు వస్తే కడివెడు ఖరముపాలకి 50 మార్కులు వస్తాయి అంటే కడివెడు ఖరముపాలు గొప్పవని బుజువైంది కదా! పార్థసారథి వెంకట్రమణన్ కుద్యోగ మిప్పించడానికి పద్ధతినే వాడారు.

వెంకట్రమణన్‌ని చూస్తే ఆండాళమ్మకి పుట్టెడు దుఃఖంగా ఉంది. అతని మీద ఎన్నో ఆశలు పెట్టుకుని ఎమ్మే దాకా చదివించింది. అవడానికి అది పెద్ద చదువేకాని చదువు పూర్తిచేసి ఏడాది అవ్వొస్తున్నా అబ్బాయి కుద్యోగం దొరక లేదు. అల్లా ఎందుకు జరుగుతోందో ఆండాళమ్మకి అర్థంకాలేదు. ఆర్నెల్లక్రితం తిరుపతివెళ్ళి మొక్కుతీర్చుకుంది కూడాను. అయితే వెంకట్రమణన్‌కి కారణం - కొంత వరకు తెలుసు. అది తను బియ్యేవరకు అత్తెసరు మార్కులతో పాస్అవడం, ఎమ్మే ఒకసారితప్పి రెండోసారి గట్టెక్కడ మూను. దాన్నే ఆండాళమ్మ 'మా వెంకట్రావ్ బియ్యేవరకు ఏక్లాసు తప్పకుండా పాస్ అయ్యాడా ఎమ్మేలో వాళ్ళమేష్టరుకి వీడంటే కిట్టక రెండు మార్కుల్లో తప్పించేసాడు' అని మరో విధంగా అంటుంది. ఆరెండు మార్కులు లిబరల్‌గా పేపర్లుదిద్ది ఆపైన వో పదిమార్కులు మోడరేషన్‌లో కలపగా తక్కువైనవి ఈ విషయం ప్రతిదేశంలోను ప్రతి ఉపాధ్యాయుడికి తెల్సినవిషయం. కాని ఆండాళమ్మకి తెలియదు. తెలిసినా నమ్మదు. ఈ విషయంలో ఆవిడతో ఏకీభవించటానికి అటువంటి పరిస్థితుల్లోనే పరీక్షలు తప్పిన విద్యార్థుల తల్లులు చాలా మంది ఉన్నారు.

ఒకరోజున దుఃఖం ఆపుకోలేక 'ఇదేం ఖర్మరా నాయనా! ఎమ్మేడిగ్రీ చేతిలో వుండికూడా నీ కుద్యోగం లేదు' అంటూ

బాపురుమేంది. 'డిగ్రీ లుంటే ఉద్యోగాలిస్తారా! ఇవ్వగలిగిన మామ వుండాలి గాని' అని వాపోయాడు రమణన్. ఆ మాటలు విన్న ఆండాళమ్మ మనోవీధిలో పార్థసారథి మెరుపులా మెరిసాడు. సారథి ఆండాళమ్మకు వరుసకి తమ్ముడు. రమణన్‌కి మామవరుసౌను. ఆయన మద్రాసులో పెద్ద ఆఫీసరు ఆయనకి మంచి వుద్యోగం, ఇల్లూ. బీచ్‌కి సినిమాలకి వెళ్ళడానికి కారు కాకుండా కార్లో వెళ్ళడానికి వయసొచ్చిన ఆడపిల్లలున్నారు. అందులో పెద్దమ్మాయి అలిమేలు కార్లో వెళ్తుంటే చూడ్డానికి కారు బాగుంటుంది ఆ అమ్మాయి బాగుండదు. అల్లా అని నడిచివెళ్తే బాగుంటుందని కాదు. ఎల్లా వెళ్ళినా బాగుండదు ఆ అమ్మాయికి వయసొచ్చినప్పటినుంచి పార్థసారథి పెళ్ళాం మంగ తనకి గుండెల మీద కుంపటి పెట్టినట్టుంటోందని అనటం మొదలుపెట్టింది. 'ఈ మధ్య మద్రాస్‌వెదరే అల్లా ఉంటోంద'ని నచ్చచెప్ప చూసాడు పార్థసారథి కాని మంగ నచ్చచెప్పబడక మొండికేసింది. అప్పుడు పార్థసారథి కేంపులు వేసుకొని రాష్ట్రం అంతా తిరిగాడు. దానివల్ల అల్లుళ్ళవటానికి అర్హతకల అబ్బాయిలు కనిపించినా కనుపించకపోయినా మంగపోరునుంచి రక్షణ లభిస్తుందికదా. అని పార్థసారథాలోచించాడు. అల్లా ఊళ్ళు తిరుగుతున్న పార్థసారథి తిరుచిరాపల్లి వెళ్ళినప్పుడు ఆండాళమ్మ ఇంటికివెళ్ళి భోంచేసి 'మీ వెంకట్రామన్ ఎమ్మే పూర్తి చేసాక మద్రాస్ పంపితే ఉద్యోగంవేయిస్తా'నని మాటిచ్చాడు. ఆ మాటిప్పుడు ఆండాళమ్మకి గుర్తొచ్చింది.

ఏ రోజున ఎక్కడ ఎందుకు ఆందోళన చేస్తారో ఏ రైలు ఏ ఊళ్ళో ఎన్ని రోజులు ఆపేస్తారో తెలియనందువల్ల రెండు మూడు రోజులకి సరిపడ్డ పులిహోర ఆండాళమ్మ పొట్లంకట్టి ఇవ్వగా తీసుకుని, రమణన్ బయల్దేరాడు. అదృష్టం వెంటాడి సకాలంలో మద్రాస్ చేరుకున్నాడు. పార్థసారథి అతన్ని వీధిలో చూసి గుర్తుపట్టి లోపలికి తీసుకువెళ్ళి హాల్లో కూర్చోబెట్టి లోపలికివెళ్ళి మంగ దేవిలా వీధిలోఉన్నది. అల్లుడు కాదగ్గ

# వడ్డించే మనవాళ్ల కధలు

వాడే కాని అన్యుడుకాదని, ఆండాళమ్మ కొడుకని చెప్పాడు మంగకి అతిథులంటె అయిష్టం, అల్లుడవటానికి అర్హతున్న అబ్బాయిలంటే ఆపేక్ష. అందుకని వెంటనే మొహం మీద నవ్వు తెచ్చుకుని వీధిలోకి వెళ్ళి అతన్ని పలకరించి ఆపైన అలిమేల్ని పిలిచి 'శ్రీరంగం నుంచి మీ బావొచ్చాడు రావే' అంటూ పిలిచింది. అలిమేలు కొంచెం వెర్రిబాగుల్ది. అందుకని 'ఏంబావా ఎప్పుడొచ్చావ్' అంటూ ఆపేక్షగా పలకరించింది. ముందర మద్రాస్‌లో అమ్మాయిలు 'బావా' అని పలకరిస్తారా అని ఆశ్చర్యపోయాడు. అతని [illegible] లో చదువుకున్న అమ్మాయిలు అరవంలో అమ్మా, నాన్నా, బావా అంటూ మాట్లాడరు. అందుకని ఆశ్చర్యపోయాడు. ఆ పైన కరిగిపోయాడు.

వయస్సులో వున్న అమ్మాయి ఎంత సాధారణపు అందకత్తెయినా సరే బావా అని పిలుస్తే కరగని బడుద్దాయి చాలా అరుదు. అందుకని రమణన్ కరిగిపోయాడు. ప్రపంచంలో తెలివి తేటలతో సాధించలేనివి కొన్ని అభిమానంతో సాధించవచ్చు. పార్థసారథి రమణన్‌కి తన తెలివితేటలతో వలపన్నాలనుకున్నాడు. ఆ అవసరం లేకుండా అలిమేలు తన అమాయకపు అభిమానంతో రమణన్‌ని మొదటి పిలుపుతోనే బంధించింది. అందుకని అలిమేల్ని అభిమానంగా చూస్తూ 'ఇప్పుడే మరదలా' అన్నాడు.

అలిమేలూ మురిసిపోయింది. పక్కగదిలో మంగా మురిసిపోయింది. కాని అనుమానం రవ్వంతకూడా లేకపోయేవరకు పార్థసారథి మురిసిపోదల్చుకోలేదు. 'ఆ పెద్ద పొట్లం లోది ఏమిట'ని అడిగింది అలిమేలు. రమణన్ అది పులిహోరని చెప్పాడు. అది వింటూనే మంగ లోపల్నుంచి దూసుకువచ్చి 'మీ ఆండాళమ్మత్త పులిహోర ఎంత బాగా చేస్తుందో తెల్సా! నిజమైన పులిహోర తినాలంటే ఆవిడ చేసిందే తినాలి' అంది. నిజానికి ఆవిడ ఆండాళమ్మను ఒకటి రెండు పెళ్ళిళ్లలోతప్ప చూడలేదు. అప్పటికి వెంకట్రమణన్, అలిమేలు చిన్నవాళ్లవడం చేత ఆవిడను పూసుకోవాల్సిన అవసరం ఈవిడకి కలగలేదు.

'నిజంగానా!' అంటూ అలిమేలు అక్కడికక్కడ పొట్లం విప్పి ఒకముద్ద తీసుకుని నోట్లో వేసుకుంది. ఆ పైన 'అత్త చాలా బాగాచేసింది బావా' అంటూ మెచ్చుకుంది. వెంకట్రమణన్‌కి అతిగానచ్చే విషయాల్లో ఒకటి ఎవరైనా తన తల్లి వంటను మెచ్చుకోడం.

మర్నాడు పార్థసారథి 'ఉద్యోగం దొరికే దాకా ఉట్టినే వుండటం ఎందుకు టైపు పరీక్షకి కట్టు అలిమేలు నేర్పుతుంది టైపు' అని చెప్పాడు రమణన్‌తో. ఆయనకి ఉద్యోగం వెంటనే దొరకటం ఇష్టం లేదు. ఆయనకి అలిమేలు విషయంలో రమణన్ అభిప్రాయం ఖచ్చితంగా తెలిస్తేగాని ఆయన అనవసరంగా శ్రమపడదల్చుకోలేదు. రమణన్‌కి తన ఆఫీసులో ఉద్యోగం వేయించటానికి నడపాల్సిన గ్రంథం ఎంత శ్రమతో కూడుకున్న పనో ఆయనకి బాగాతెలుసు. అందుకని టైపుమిషతో వాళ్ళిద్దరినీ కలిపాడు. అలిమేలు ఆపేక్ష ఒక కారణం అయితే, వయసొచ్చిన ఆడపిల్లతో చనువుగా మసిలే అవకాశం రావటం ఇదే మొదటిసారవటం రెండో కారణం. ఈ రెండు కారణాల వల్ల రమణన్ టైపు నేర్చుకోడం మొదలు పెట్టాడు. అతని దినచర్యలో పొద్దున్న టైపు, మధ్యాహ్నం షార్ట్‌హాండ్ సాయంత్రం అలిమేలుతో బీచికి బజారుకి షికార్లు ముఖ్యాంశాలయ్యాయి.

రెండు నెలలయ్యేసరికి పార్థసారథికి రమణన్‌మీద పూర్తి నమ్మకం కుదిరి వడ్డనకు ప్రయత్నాలు మొదలు పెట్టాడు; అందులో మొదటి కార్యక్రమంగా డెప్యుటేషన్‌మీద మరో శాఖలో పై ఊళ్లో ఉన్న రామనాధన్‌ని వెనక్కి రమ్మని ఉత్తరంమీద ఉత్తరాలు ఆఫీసుద్వారా పంపి ముందు తిరిగొస్తే మళ్లీ డెప్యుటేషన్‌మీద పంపిస్తానంటూ నోటికబుర్లు పెట్టాడు. రామనాధన్‌కి బోల్డంత పలుకుబడి వుంది. రామనాధన్ డెప్యుటేషన్ తిరిగి సంపాదించటం ఖాయం. ఒకవేళ రామనాధన్ సంపాదించలేకపోయినా రామనాధన్‌కికింద మెట్లలో పనిచేస్తున్న ఇద్దరు ముగ్గురు అమాత్యుల అంతరంగికులు ఊరుకోరు. రామనాధన్ డెప్యుటేషన్‌మీదపోతే వచ్చే చెయిన్ ప్రమోషన్లో వాళ్ళు నిచ్చెనపై మెట్లకిపోతారు.

అందుకని వాళ్ళు రామనాధన్‌ని డిపార్టు మెంటులో ఎక్కువరోజులుండనీరు. ఇది పార్థసారధికి తెలియకకాదు, కాని రామనాధన్ వెనక్కివస్తే, అతనులేనప్పుడు టెయిన్ ప్రమోషన్ వల్ల టెంపొరరీగా ఖాళీ అయిన విచ్చేన అట్టడుగుమెట్టులో నోరు, పలుకు బడిలేక, ఏదో దైవపాటునవల్ల ఉత్త మెరిట్‌తో వుద్యోగం సంపాదించిన అభాగ్యన్, అనే శాల్తీకి ఉద్యోగం వూడుతుంది సరీగ్గా అదే పార్థసారధికి కావల్సింది.

రామనాధన్ వెనక్కివచ్చి మళ్ళా బయటికి పోడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాడు. అతనికింద వాళ్ళు అమాత్య శేఖరులతో చెప్పుకున్నారు. అభాగ్యన్ ఎవరితోను చెప్పుకో లేదు. అందుకని పార్థసారధితో చెప్పుకు న్నాడు. మేకపిల్ల తోడేలుని నమ్మింది. గవర్నమెంటు రూల్స్ ప్రకారం రామనాధన్ లేనప్పుడు వచ్చే ఖాళీకి అభాగ్యన్ దరఖాస్తు పెడితే పూర్వం ఒకసారి పనిచేసి ఉన్న కారణాన్న అతడ్ని తీసుకోవాల్సి వస్తుంది. పార్థసారధి కల్లాంటికోరిక ఏకోశానాలేదు. అందుకని మరోచోట ఒక చిన్న పర్మనెంటు ఉద్యోగం అభాగ్యన్‌కి తన రికమెండేషన్‌తో ఇప్పించాడు. ఆకలికి ఆగలేని అభాగ్యన్ అందులో జేరాడు.

అప్పుడు పార్థసారధి తను కూడా వో చెయ్యేసి రామనాధన్‌ని డిప్యుటేషన్ మీద తోలేసాడు. ఆ తరువాత టెంపొరరీ ఉద్యోగానికి ప్రకటన పారేసాడు. అభాగ్యన్‌తో ఈ ఉద్యోగం రామనాధన్ వెనక్కి రాగానే వూడుతుందని, అందుకని ఉన్న ఉద్యోగాన్నే అంటిపెట్టుకుని ఉండమని చెప్పి నమ్మించాడు. ఆ విధంగా అభాగ్యన్ అడ్డు తగల కుండా కట్టుదిట్టం చేసుకున్నాడు. రాక్షసుడికి అమృతం దొరక్కుండా జాగ్రత్తపడ్డాక మరి దేవతకి వడ్డించాలి కదా! అందుకని పార్థసారధి నిర్మొహమాటంగా వడ్డనకు దిగాడు. ఇక్కడ వడ్డనకి ప్రయత్నాలు జరుగుతుంటే రమణన్ టైపు షార్టు హాండ్ పరీక్షలకి కట్టి లోయర్ పరీక్షలు బొటా బొటిగా పాస్ అయ్యాడు. పార్థ సారధి దూరమాలోచించి రమణన్‌ని తిరుచిరాపల్లి వెళ్లి అక్కడనుంచి ఉద్యోగానికి అప్లయ్ చేయమన్నాడు. పార్థసారధి కూతురు రమణన్‌కి నచ్చే విషయంలోలాగానే, రమణన్‌కి ఉద్యోగం వేయించే విషయంలో కూడా ఏ రిస్కు తీసుకోదల్చుకోలేదు ఆయన.


**అప్లయి చేసిన వాళ్ళలో మెట్రిక్ దగ్గర** నుంచి బియ్యేదాకా ఫస్టుక్లాసులో పాసయిన వరదరాజన్ను, బియ్యేవరకు సెకండు క్లాసులో పాసయ్యి టైపు, షార్టు హాండు, హయ్యరు పరీక్షలు పాసయిన రాఘవన్ను వున్నారు. వీళ్ళని కాదని రమణన్‌కి ఉద్యోగం ఇవ్వాలి. అదీ పార్థసారథి సమస్య. దాని గురించి రాత్రింబగళ్ళు ఆలోచించి సెలక్షన్ బోర్డుకి సహాయక సూత్రావళి ఒకటి తయారుచేశాడు. అది పాయింట్ల పద్ధతి మీద తయారుచేసింది. అది ఈ విధంగా వుంది.

సెలక్షన్ బోర్డు సైకాలజీ బాగా తెల్సు. వాళ్ళు ఎవరికీ నాలుగు పాయింట్లివ్వరు; ఎవరికీ సున్నా ఇవ్వరు. అందుచేత రమణన్‌కి ఉద్యోగం ఖాయం.

పార్థసారధి ఇంత డొంకతిరుగుడు పద్ధతిలో రమణన్‌కి ఉద్యోగం వచ్చే ఏర్పాటు చేశాడు. పైన తయారు చేసిన పట్టిక చూడ్డానికి ధర్మసమ్మతంగా వుంది. ఇది మొదటి పాయింటు. రెండు రమణన్‌కి పార్థసారధికి గల చుట్టరికం ఎవరికీ తెలియదు, ఇది రెండో పాయింటు. ఒకవేళ

| పాస్ అయిన పరీక్ష | పాస్ అయిన విధం | పాయింట్లు |
|---|---|---|
| మెట్రిక్ | అ ఫస్టుక్లాసు తత్సమానం | 1 |
| | ఆ. తదితరం | 0 |
| పి. యు. సి | అ ఫ. క్లా. లేక తత్సమానం | 3 |
| | ఆ తదితరం | 2 |
| బి ఎ | అ. ఫ. క్లా. లే త. | 5 |
| | ఆ తదితరం | 4 |
| ఎమ్ ఎ | అ. ఫ. క్లా. లే త | 7 |
| | ఆ తదితరం | 6 |
| టైపు | అ. హయ్యర్ | 4 |
| | ఆ. లోయర్ | 3 |
| షార్టు హాండ్ | అ. హయ్యర్ | 4 |
| | ఆ. లోయర్ | 3 |

అంటే ఈ పద్ధతిలో రమణన్‌కి 18 పాయింట్లు, వరదరాజన్‌కి 9 పాయింట్లు, రాఘవన్‌కి 14 పాయింట్లు వస్తాయి. అందుకని రమణన్‌కి రాఘవన్‌కి ఉన్న తేడా అంటే నాలుగు పాయింట్లు ఇంటర్వ్యూకి కేటాయించాడు. ఇక్కడ పార్థసారధి రిస్కు తీసుకున్నాడు అనిపించచ్చు. కాని ఆతనికి తెలిసినా ఇంటర్వ్యూకి 3 పాయింట్లు పెట్టి రమణన్‌కి ఉద్యోగం ఖచ్చితంగా వచ్చే ఏర్పాటు చేయకుండా 4 పాయింట్లుంచిన పార్థసారధి ధర్మ బుద్ధికి సంతోషించాలి వాళ్ళుండరు, ఇది కూడో పాయింటు. ఒకవేళ ఎవరయినా పార్థసారధి ప్లాన్ పోల్చుకున్నా, ఆఫ్టరాల్ ఇది టెంపరరీ ఉద్యోగమే



## నెం. 79: 16 క్లూలు (తెలుగు తర్జుమా)

1. పనితనంతో సాధారణంగా మానవీయగుణ రహితమైన ఖచ్చితం/కళాత్మకత అయివున్నది.
2. ప్రపంచంలో మనము నిజంగా ఏది సాధించితిమో / పొందయోగ్యమో దానికి పోటీగా మనము నిలుపుకొనవలసింది లేక సహింపవలసింది ఏమియునూలేదు.
3. ప్రేమ సర్వదాక్షమించుట మాత్రమే కాదు కాని శక్యమైనప్పుడల్లా నిర్దోషత ప్రకటింప/ ప్రాయశ్చిత్తం చేయగోరును.
4. జనవ్యాప్తమైన సూచన ప్రవృత్తి/ ఫేషన్‌ని సృష్టిస్తుంది. అని మనమెరుగుదుము తుదకు ఇది అసత్యమైన యెడల ఇంకప్రచారం, లోక ప్రసిద్ధ మరియు విజ్ఞాపనం వృథా కల్పిత బూటకములే.
5. గొప్ప నటుడు / లేఖకుడు జీవనం యొక్క అపూర్ణత యొక్క చిహ్నమే.
6. యుక్తముగానియమితమైన ఏ సమాజములోనైనా మహత్వాకాంక్ష / కళ ఒక ముఖ్యమైన సామాజిక సొత్తు అని ఏ బుద్ధిమంత వ్యక్తియైనా తెలిసికొనగలిగి యుండవలెను.
7. అన్ని సాధారణ ప్రమాణములందునూ చాలా వెనుకబడియున్న / చెడ్డవారైన తలిదండ్రుల మమకార బుద్ధులైన పిల్లలకు సహాయము చేయగోరువారికి తత్పరిస్థితి నిరంతర ఆశ్చర్య జనకమూలమై యున్నది.
8. యువ్వనము మార్పుకు కాలము, కాని అది విభేధములకు / ధృడనిశ్చితములకు మరియు అసంగతములకునూ కాలమై యున్నది.
9. మృత్యువు / ఇచ్ఛ మానవజాతికి అన్నిటినీ మించిన అతిగొప్ప శత్రువు అయినప్పటికీ అది కేవలం ఒక కల్పిత శత్రువే., ఎందుకనగా నిజానికి దాని అస్తిత్వం లేనేలేదు.
10. రొమాన్స్, ఉచ్ఛయోచనలు, ఆదర్శ కల్పన ఇవన్నియు మనస్సును సమృద్ధ పరచుటకు మరియు బావనలను/ప్రేరక శక్తులను మిశ్రిత చిక్కు పరచుటకు అనుకూలించుచున్నవి.
11. జ్ఞానం, ఏమాత్రమైనా సర్వ శ్రేష్ఠత/ అస్తిత్వముకు ఆవశ్యక షరతు అయివున్నది.
12. ఘనమైన / సదాచార కార్యములను నిర్వర్తించేవారు తమ కార్యకాలమందుఅత్యున్నత దశకు చేరుదురు.
13. స్వతంత్రత / వివేకము మరియు సృజనశీల ప్రవృత్తికాలము, మరియు స్థానములసంబంధంలో మనకు కానరాని భావములు.
14. క్రికెట్ విధులు ఆకస్మికభీతి / వ్యవహారరీత్యా సర్వదా దిద్దుబాటు చేయబడుచుండును.
15. ఈనాడు, కార్యనిర్వహణకు, సహాయమొనర్చుటకు, అన్యులసహాయమును పొందుటకు, మంచిపౌరుడుగా నుండుటకు సమయానుకూలంగా / కలిసిమెలిసి వుండి తీరవలెను.
16. తమ కర్మయందు నమ్మిక, నిగూఢరూపంలో అత్యంత తీవ్రత కవులను/ఉపదేశకులనుజీవింపజేయును అనేది ప్రత్యక్ష నిదర్శనం.

## No. 79 : 16 CLUES

(1) Craftsmanship has generally a dehumanised **Accuracy / Artistry.**

(2) Nothing that we have to endure or put up with in this world is anything in comparison with what we really **Achieve / Deserve.**

(3) Love always seeks, not only to forgive, but wherever possible to **Acquit / Atone.**

(4) We know that mass suggestion creates **Action / Fashion**, ultimaediy. If this be untrue, then propaganda, publicity advertising are myths !

(5) The great **Actor / Writer** is the very symbol of life, of the non-perfect.

(6) Any intelligent person ought to be able to see that in any properly composed community **Ambition / Art** is an important social asset.

(7) The attachment of children to parents who, by all ordinary standards, are very **Backward / Bad** is a never-ceasing source of wonder to those who seek to help them.

(8) Adolescence is a time of change but it is also a time of **Contrasts / Convictions** and contradictions

(9) Though **Death / Desire** is the greast enemy of mankind, it is only an imaginary enemy, because in reality it does not exist.

(10) Romance, lofty ideas and ideals, imagination, all contribute to enrich the mind and to complicate the **Emotions / Motivations**

(11) Knowledge is rather the essential condition of all **Excellence / Existence**

(12) Those who perform **Fabulous / Virtuous** deeds rise higher in the course of their career

(13) **Freedom / Wisdom** and creative activity are not ideas which we encounter as relations in time and space

(14) The laws of cricket have always been modified by **Panic / Practice**

(15) Today to get on, to be helpful, to induce help from others, to be a good citizen, one must be **Pliable / Sociable**

(16) It is evident that a faith in their vocation, mystical in intensity, sustains **Poets / Preachers.**

---

లిట్‌క్విజ్ క్లూలు అన్నియు రచయితల రచనల నుండి గ్రహింపబడినవి. అవి వేనికవే పూర్తి అర్థములు గలవి. ఒక్కొక్క క్లూకు మారు పదములు అక్షర క్రమమున యేర్పాటు చేయబడినవి. మొదటి మారు పదముల యొక్క అక్షరక్రమమున క్లూలన్నియు యేర్పాటు చేయబడినవి. లిట్‌క్విజ్ వీక్లీ అఫిషియల్ సొల్యూషనుతో రచయితల పేర్లు, వారి రచనల పేర్లు ప్రకటింపబడును.

## వడ్డించే మనవాళ్ల కథలు

కదా అని కొంచెం నిర్లిప్తంగా వూరుకుంటారు. ఇది నాలుగో పాయింటు. ఇన్ని పాయింట్లు పార్థసారథి ఆలోచించాడు.

ఇంటర్‌వ్యూనాడు కమిటీలో పార్థసారథి నోరు విప్పలేదు. సెలక్షన్ బోర్డుకున్న స్వేచ్ఛ నాలుగు పాయింట్లకి పరిమితం కనుక పార్థసారథి తను నోరు విప్పకపోయినా పరవాలేదని నోరుమూసుక్కూర్చున్నాడు. పాయింట్ల సూత్రావళి సెలక్షన్‌బోర్డు అనుసరించేలా చూసుకున్నాడు. దాంతో ఇంటర్‌వ్యూలో కడివెడు ఖరముపాలు, గరిటెడు గంగగోవు పాలు కంటేను చెంబుడు మేకపాలకంటేను మేలని ఋజువైంది.

ఉద్యోగం వేయించిన పార్థసారథి అండాళమ్మను పిలిపించి పక్కవీధిలో కాపురం పెట్టించాడు రమణన్ తనతో ఉంటే చూసేవాళ్లు గుసగుసలు మొదలుపెడ్తారని పార్థసారథికి తెల్సు, రమణన్ ఉద్యోగం లేనప్పుడు అతన్ని ఆఫీసులో కొందరు పార్థసారథింట్లో చూసినా శ్రద్ధగాచూసి గుర్తుంచుకోలేదు. 'అయినా రమణన్‌కి క్వాలిఫికేషన్స్ లేకపోతేగా, గంపెడన్ని ఉన్నాయి.' అని చూశాయగా గుర్తున్నవాళ్లు మనస్సుకు నచ్చచెప్పుకున్నారు. కొన్నాళ్లకి రామనాథన్ పర్మనెంటుగా పై ఊళ్లోనేఉండే ఏర్పాటు చేసాడు. దీనికి అమాత్యవరుల అంతరంగికులు సహాయం చేసారు. ఇది రోగికి వైద్యుడికి నచ్చిన పథ్యం కనుక రామనాథన్ నోరెత్తలేదు. కింద మెట్టు ఖాళీ పర్మనెంటు కాగానే రమణన్‌ని అందులో కన్‌ఫర్మ్ చేసారు.

ఒకసారి ప్రభుత్వపు పరంపదం నిచ్చెనలో ఎల్లాగో అల్లాగ చోటు సంపాదిస్తే ఆ పైన పై మెట్టు ఖాళీ అయినప్పుడల్లా పైకి పోవడమే. పాము వాత పడకుండా చూడ్డానికి పార్థసారథి ఉండనే ఉన్నాడు. రమణన్ ఉద్యోగం ఖాయమైన మూడు నెలల్లో అలమేలు మెళ్లో రమణన్ మూడు ముళ్లు వేసాడు.

(పైవారం విను గుబెందని విక్రమార్కుడి కథ)

# వడ్డించే మనవాళ్ల కథలు

3

## విసుగు చెందని విక్రమార్కుడి కథ

కె.వి.యస్. శర్మ



బేతాళుడు ఎంత విసిగించినా విక్రమార్కుడు విసుగు చెందలేదు. ఎన్నిసార్లు జారిపోయినా అన్నిసార్లు పైకి పాకింది సాలీడు. ఎన్నిసార్లు వోడిపోయినా గెలిచేవరకు యుద్ధంచేసాడు బ్రూసు. ఎందుకు? వాళ్లంతా ప్రజ్ఞానిధులు కనుక. వాళ్లకి ఎన్ని విఘ్నాలు కలిగినా వాళ్లకి ఉత్సాహం ఇనుమడిస్తుందే కాని తగ్గదు. ఒక్కొక్కప్పుడు వడ్డించే మనవాళ్లకి చాలాసార్లు సగందూరం వచ్చేసరికి ఎవరో ఒకరు అడ్డం తగుల్తారు. కష్టపడి మన దాకా చేరినా అక్కడ విస్తరుండదు. ఇన్ని కష్టాలున్న వాళ్లు మనకి వడ్డించ దల్చుకున్నారు కనుక నిరుత్సాహ పడకుండా సమయం కల్సొచ్చేవరుకు ఆగి వడ్డించి తీరుతారు. అటువంటి పట్టు విడవని ఫణిక్కర్‌కథ ఇది.

ఫణిక్కర్‌కి స్వంతరాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వపు వుద్యోగంవుంది. ఆయనకి లక్ష్మి అనే గారాబాల కూతురువుంది. లక్ష్మికి చిన్నప్పుడు దేవానంద్, వహీదారహమాన్ల సినిమాలు, కొంచెం పెద్దప్పుడు రాజేష్‌ఖన్నా, షర్మిలా టాగూర్ సినిమాలు చాలా ఇష్టం. అన్ని పుస్తకాల్లోని ప్రేమకథలు చదువుతుంది. అందాల రాజకుమారుడి కోసం కలలు కనేది. ఇల్లా ఉండగా పక్కింట్లోకి మంచి విగ్రహపుష్టిన్న అబ్బాయి వచ్చాడు. ఆ అబ్బాయి సినిమాల్లో హీరోలాగా అందంగా ఉంటాడు. అందుకని లక్ష్మి ఆ అబ్బాయి చెల్లెల్తో స్నేహంకట్టి ఆ అబ్బాయిపేరు రమణ్ వల్సాంకర్ అని తెలుసుకుంది. పైగా అతను సివిలింజినీరింగ్ చదుపుతున్నట్టుకూడా తెల్సుకుంది. అయితే అప్పటికింకా ఇంజినీర్లమీద కార్టూన్లు రావటంలేదు కాని వాళ్లకి ఉద్యోగాలు వస్తున్నాయి. అందుకని ఎంచక్కా హృదయం పారేసుకుంది. అల్లా లక్ష్మి పారేసుకున్న హృదయం రమణ్‌కి దొరికింది. అది తీసుకువెళ్లి 'ఇదుగో మీ హృదయం నాకు దొరికింది' అంటూ మంచి బాలుడులా ఇచ్చేయబోయాడు. ఎవరైనా మనం పారేసుకున్న వస్తువు తెచ్చిఇస్తే మనం బహుమానం ఇవ్వాలికదా! అందుకని లక్ష్మి అతను తెచ్చిఇచ్చిన వస్తువును తిరిగి బహుమానంకింద ఇచ్చేసింది. 'నేను మాత్రం ఉత్తినే బహుమానాలు పుచ్చుకోడం ఎందుకు?' అని రమణ్ ఆలోచించి రమణ్ తన హృదయాన్ని లక్ష్మికి బహుమానంగా ఇచ్చేసాడు. లక్ష్మి అది ఆనందంగా అందుకుంది.

ఈ ఇచ్చిపుచ్చుకోడాలు నచ్చని వ్యక్తి ఫణిక్కర్ 'అతన్ది అతనికిచ్చేసి నీది నువ్వు తెచ్చుకో' అని కూతురుకి చెప్పిచూసాడు. లక్ష్మి; చేతిలో తాయిలం ఎవరైనా లాక్కుంటే చిన్నపిల్లలు చేసినంత గొడవ చేసింది. ఆఖరికి ఫణిక్కర్ గారాబాల కూతురు పట్టుదలకి లొంగాల్సి వచ్చింది. అయితే ఫణిక్కర్‌కి పెద్ద ఉద్యోగస్తుడికి తప్ప తన కూతుర్నివ్వటం ఇష్టంలేదు. లక్ష్మికి రమణ్‌ని తప్ప ఇంకెవర్ని పెళ్లి

చేసుకోడం ఇష్టంలేదు. ఫణిక్కర్‌కి లెక్కలు వచ్చు. అందుకని ఈ సైమల్టేనియస్ ఈక్వేషన్స్‌కి ఒకటే సొల్యూషన్అని అది రమణ్ పెద్ద ఉద్యోగస్థుడవడం అని పోల్చుకున్నాడు. ఉత్తబియ్యతో పెద్ద ఉద్యోగం కష్టం కనుక అతని పెద్దవాళ్ల దగ్గరకు వెళ్లి తను చల్లకోసం వచ్చినట్టు చెప్పి ముంతపైన పెట్టాడు. రమన్ విదేశాలు వెళ్లివస్తే మంచిఉద్యోగాలు వస్తాయని చెప్పాడు. వాళ్ల కోరగా ఫణిక్కర్ నడుము కట్టుకుని రమన్‌ని ఏదో గవర్నమెంట్ స్కాలర్‌షిప్‌లో పైదేశాలకి తోలేసాడు అయితే రమణ్ బుర్ర గట్టిది. అందులోకి ఏది చప్పున ప్రవేశించలేదు. అందరు ఏడాది తీసుకునేదానికి మూడేళ్లు తీసుకుని తిరిగి వచ్చాడు.

అయితే రమణ్ తిరిగొచ్చేసరికి పరిస్థితులు విషమించాయి. ఇంజనీర్లమీద అప్పటికే ఒకటోరెండో కార్టూన్లు వచ్చాయి. పైగా అంతకుముందు పైదేశాలకి వెళ్లినవాళ్లు పి. హెచ్. డి. లు తీసుకువచ్చారు. ఇండియాలో ఉన్నవాళ్లకూడా కాలక్షేపానికి పి. హెచ్. డి.లు చేసారు. అందుకని రమణ్‌కి వుద్యోగం విషయంలో చాలామంది శక్తిసంపన్నులైన పోటీదారు లేర్పడ్డారు. అందుచేత ఏవో రెండు ఇంటర్వ్యూలకి వెళ్లి రమణ్ పరాజయం పొందాడు. ఏం చేయాలా అని ఫణిక్కర్ బుర్ర పాడు చేసుకోటం మొదలుపెట్టాడు. ఒకరోజు అర్జెంటుగా ఆఫీసుకువెళ్తూ చొక్కాకి గుండీలు తెగిపోయినట్టు గుర్తించాడు. అప్పుడు 'అమ్మాయి లక్ష్మీ! చొక్కాకి గుండీలు కుట్టు' అన్నాడు. ఆ అమ్మాయి సూదిలో దారం ఎక్కించటానికి నానా తిప్పలూపడి అయిదోసారి ఎక్కించ గలిగింది. అప్పుడు ఫణిక్కర్‌కి జ్ఞానోదయం కలిగింది. పట్టు విడవకుండా ఏ పనైనా చేస్తే విజయం తథ్యం అని గుర్తింపు కలిగింది. చిన్నప్పుడు చదువుకున్న బ్రూసు సాలీడుకథ గుర్తుకొచ్చింది.

ఇల్లా ఉంటుండగా సివిలింజినీరింగ్ ఉద్యోగం ఒకటి ఖాళీ అయింది. కేంద్ర ప్రభుత్వం తరుపున దరఖాస్తులు కోరుతూ ఫణిక్కర్ ప్రకటనిచ్చాడు—రమణ్ చేత దరఖాస్తు పెట్టించాడు. అయితే అడుగులోనే హంసపాదులాగా అప్లైచేసిన వాళ్లలో సుబ్బా

# వడ్డించే వనవాళ్ల కథలు

రావనే పి. హెచ్. డి. కుర్రాడు కూడా ఉన్నాడు. అయితే రమణ్‌కున్నది విదేశీడిగ్రీ కనుక ఈ అవాంతరాన్ని సులభంగానే దాటచ్చునని ఫణిక్కర్ అనుకున్నాడు. సెలక్షన్‌బోర్డులో వాడేక్కర్, దండేక్కార్ లను వేసుకున్నాడు అయితే వాడేక్కర్‌కి చిన్నప్పటి నుంచి ఆదర్శాలు గట్రా అంటే ఇష్టం. లాలూచీలూ. అభిమానాలూ అంటే కిట్టవు. మామూలుగా అయితే వాడేక్కర్ లాంటి దుష్టుల్ని కిందే ఉంచేద్దురు, కాని అతగాడు కిందే ఉంటే తడి కిందవాళ్ళకి ప్రమోషన్లు రాని పరిస్థితుల్లో అతనికి ప్రమోషన్నిచ్చి ముందుకు నెట్టేసారు. అంటే అతడ్ని పక్కన పెట్టడానికి ప్రయత్నాలు జరగక కాదు. కాని కోర్టువారు ఆ ప్రయత్నాలు సాగనీయలేదు. ఇంటర్వ్యూలకి ముందర ఇండియన్ పి. హెచ్. డి. కంటే విదేశీ మాస్టర్స్ డిగ్రీ గొప్పదని ఫణిక్కర్, కాదని వాడేక్కర్ వాదించారు. వాడేక్కర్ అడిగిన ప్రశ్నలవల్ల రమణ్‌కి సుబ్బారావుకిగల భేదం దండేక్కర్‌కి తెలిసిపోయి అతనూ వాడేక్కర్ పక్షమే వాదించాడు. వీళ్లవిషయం ముందరే తెలిసుంటే ఫణిక్కర్ వీళ్లని సెలక్షన్ బోర్డులోని తీసుకోకపోను. కాని అప్పటికే చేతులు కాలాయి. ఏకాభిప్రాయం కుదర నందువల్ల ఖాళీ భర్తీచెయ్యక పోడానికి తమకుగల హక్కును సెలక్షన్‌బోర్డు వాడుకుంది.

ఒకసారి సెలక్షన్‌బోర్డంటూ ఎర్పరిచాక అందులోని మెంబర్లు మనకిబ్బందిగా వున్నారు కదా అని వాళ్లని తీసేసి మరొకళ్లను వేసుకోడానికి వీల్లేదు కదా! అందుకని ఫణిక్కర్ రెండోసారి కాస్త జాగ్రత్త పడ్డాడు. ఇంకోవుద్యోగం మరో రెండు నెలల్లో ఖాళీ అవుతోందని తెలిసి అంత వరకు ఆగి అప్పుడు రెండు వుద్యోగాలకి కలిపి ప్రకటన చేసాడు. ఈసారి ఒకటి సుబ్బారావుకిస్తే రెండోది రమణ్ కివ్వడానికి వాడేక్కర్‌కి అభ్యంతరముండదు కదా అని ఫణిక్కర్ అనుకున్నాడు. కాని ఈసారి ఫారిన్‌లో పి. హెచ్. డి చేసి, నోబెల్ బహుమానం పచ్చిన ఖొరానో అనే సివిలింజినీరింగ్ పిల్లాడు ఇండియా వచ్చాడు వచ్చి ఊరుకోకుండా ఈ వుద్యోగాల ప్రకటన చూసి దరఖాస్తు పెట్టాడు.

ఇంటర్వ్యూనాడు ఫణిక్కర్ మేకపోతు గాంభీర్యంతో వాడేక్కర్‌ని చూసి 'ఈసారి నీకు నాకు పేచీలేదు. ఒకఉద్యోగం రమణ్‌కి మరొకటి సుబ్బారావుకి' అన్నాడు. లేకపోడమేమిటి అదల్లాగే ఉంది 'ఖొరానా ఫారిన్ పి. హెచ్. డి.' అన్నాడు వాడేక్కర్ 'పోనీ సుబ్బారావుకి మానేసి ఖొరానాకి ఇద్దాం' అని రాజీకొచ్చాడు ఫణిక్కర్. 'నేనన్నది అదికాదు. ఒకటి సుబ్బారావుకి మరొకటి ఖొరానాకి అని తను కూర్చున్న కుర్చీకి మూడేకాళ్లు అని వాదించాడు వాడేక్కర్. దాని ఫలితంగా రమణ్‌ని తన ప్రశ్నలతో వాడేక్కర్ ఉక్కిరిబిక్కిరి చేస్తే ఫణిక్కర్ సుబ్బారావుని, ఖొరానాని తన ప్రశ్నలతో తికమక పెట్టాడు. దండేక్కర్ చూస్తూ ఊరుకున్నాడు. సెలక్షన్ బోర్డువారు తమ హక్కుని మరోసారి వాడుకుని ఉద్యోగాలు నింపలేదు.

మూడోసారి ఫణిక్కర్ చాలా కష్టపడి పైలంతా స్టడీ చేసాడు. అప్పుడతనికి అర్థమైందేమిటంటే సుబ్బారావుది నీటి పారుదల (హైడ్రాలిక్స్) అయితే ఖొరానాది (కట్టడాలు స్ట్రక్చర్స్) రమణ్‌ది ప్రజారోగ్యం (పబ్లిక్‌హెల్తు) అనీను అల్లా అర్థమయ్యాక ఓ అర్ధరోజు ఆలోచించాడు, ఆపైనా ఓ ఉద్యోగాన్ని నీటికట్టడాలికి (హైడ్రాలిక్ స్ట్రక్చర్) మరొకటి ప్రజారోగ్యానికి కేటాయిస్తే పోలా అనుకున్నాడు. పోయేది సుబ్బారావుగాని ఖొరానాగాని. అల్లా కేటాయించి ప్రకటన ఇచ్చాడు. ఇంటర్వ్యూనాడు నీటికట్టడాలికి పొద్దున్న. మధ్యాహ్నం ప్రజారోగ్యంకి కేటాయించాడు. ఆరోజు పొద్దున్న వాడేక్కర్ సుబ్బారావుని బలపరుస్తే ఫణిక్కర్ కూడా సుబ్బారావునే బలపర్చాడు. దండేక్కర్ అడ్డుపెట్టలేదు. సుబ్బారావుకి వుద్యోగం వచ్చింది.

సుబ్బారావు వుద్యోగం విషయంలో ఏకాభిప్రాయం కుదిరాక మధ్యాహ్నం వాడేక్కర్‌ని చూస్తూనే ఫణిక్కర్ స్నేహపూర్వకంగా నవ్వాడు. నవ్వితే పోయేదేముందని వాడేక్కర్ కూడా నవ్వాడు. కాని ఇంటర్వ్యూలో తన ప్రశ్నలతో రమణ్‌ని తుక్కు రేకొట్టాడు. ఫణిక్కర్ కిది నచ్చలేదు. కాని మనిషి నవసరంగా రెచ్చ


కొట్టడం ఇష్టంలేక వూరుకున్నాడు. కేండిడేట్లందరూ అయ్యాక వచ్చినవాళ్లలో రమణ్ న్యాయం కనుక రమణ్‌ని తీసుకుందామని ఫణిక్కర్ అన్నాడు. ఆమాట నిజమే అయినా, ఒక రెండు నెలలాగితే ఇంకా మంచివాళ్ళు రావచ్చునని ఆ వుద్యోగానికి రమణ్ తగడని వాడేక్కర్ అన్నాడు. దండేక్కర్ అతనో ఏకీభవించాడు. బహుశహ ఫణిక్కర్ తనకి రమణ్‌లోవున్న ఇంటరెస్టు ఏమిటో చెప్తే ఒవలిద్దరు సరేనందురేమో కాని ఫణిక్కర్ మెరిట్‌వాదం చేసాడు. అదయ్యాక అందరు ఒకేరాష్ట్రం వార్తైవుండి రమణ్‌కి వుద్యోగం రాకపోటం అన్యాయంఅని ప్రాంతీయవాదం చేసాడు. మిగిలిన ఇద్దరు కేంద్ర ప్రభుత్వవుద్యోగాలలో ప్రాంతీయ భావాలకి తావు లేదన్నారు. సెలక్షన్‌బోర్డు ఖాళీని నింపకపోడానికి నిశ్చయించుకుంది.

ఇల్లా వుంటూవుండగా ఈ పరిశీలనార్థం, ఆ పరిశీలనార్థం అంటూ కేంద్ర ప్రభుత్వం విదేశాలు పంపించే మూళ్లో వాడేక్కర్‌ని ఫణిక్కర్ మూడు నెలలపాటు తన పలుకుబడినంతా వినియోగించి తోలేసాడు. ఆలస్యంలేకుండా వెంటనే ప్రకటనిచ్చేసి తనకి రమ్ మరియు రమ్మీ స్నేహితుడైన పర్నీట్‌క్కర్‌ని సెలక్షన్‌బోర్డులో వేసుకున్నాడు. వెంటనే ఇంటర్‌వ్యూ ఏర్పాటుచేసాడు. ఈసారి పొంచివున్న ప్రమాదం దండేక్కర్ రూపంతో బయటపడింది. అతను 'కిందటిసారి రమణ్‌ని వద్దనుకున్నాము కదా! ఇప్పుడు కావాలనుకోడం ఏం బావుంటుంది? బావుండదు వద్దు' అన్నాడు. చాలా బాగుంటుంది కిందటిసారి చేసినతప్పు మళ్లీ చేయడం బావుండదు కాని సరిదిద్దుకోడం చాలా బాగుంటుంది' అన్నారు మిగిలిన ఇద్దరు మాటమాటవచ్చి సెలక్షన్‌బోర్డువాళ్లు తమ హక్కును మరోసారి వాడుకున్నారు.

అయిదోసారి విసుగు చెందని విక్రమార్కుడు తన ప్రయత్నం మొదలుపెట్టాడు. అయితే ఈసారి ఏవిధమైన రిస్కు తీసుకోదల్చుకోలేదు. ఇంటర్‌వ్యూ డేటు నిర్ణయించి, ఆరోజే దండేక్కర్‌కీ లెటర్ టైపుచేయించినా అది ఇంకా ఇంటర్‌వ్యూకి రెండు రోజులుందనేవరకు పోస్టు చేయించలేదు ఫణిక్కర్. ఆ ఉత్తరం అందిదండేక్కర్ ఇంటర్‌వ్యూకి రాదల్చుకున్నా ఇంటర్‌వ్యూ టైముకి రాలేదు. అది ఫణిక్కర్ పన్నాగం అయితే దండేకర్ మొండిఘటం కనుక తను ఇంటర్‌వ్యూనాడు మధ్యాహ్నం విమానంలో వస్తున్నట్టు అందుకని కొద్ది గంటలపాటు ఇంటర్‌వ్యూని పోస్టుపోన్ చెయ్యదల్చుకుందిగా టెలిగ్రామ్ ఇచ్చాడు. ఫణిక్కర్ అటువంటి తెలివి తక్కువపని ఏమీ చెయ్యదల్చుకోలేదు అందుకని ఆ టెలిగ్రామ్ అందుకున్న గుమస్తాని పిల్చి 'నువ్వెన్నిరోజులబట్టో మీ అత్తగారివూరు వెళ్దామనుకుంటున్నావు కదా! ఇవాళ వెళ్లు' అన్నాడు. తనదగ్గర డబ్బులేదన్నాడు గుమస్తా. అప్పుడు ఫణిక్కర్ ఈ అయిదురూపాయిలు ఉంచుకో' అంటూ నో అయిదు చేతిలో పెట్టాడు. ఆ మర్నాడు అనుకున్నవిధంగా పొద్దున్నే ఇంటర్‌వ్యూలు జరిపి మూడో సభ్యుడైన దండేక్కర్ రానందుకు రెండు నిమిషాలు అఫీషియల్‌గా చింతించి ఆపైన ఆ వుద్యోగం రమణ్‌కి కట్టబెట్టాడు. టెలిగ్రామ్ విషయం ఆఖరికి పర్నీట్‌క్కర్ కూడా తెలియదు. తెలిసిన గుమాస్తా ఊళ్లోలేడు. దండేక్కర్ మధ్యాహ్నం రాగానే 'మీరొస్తున్నట్టు తెలిస్తే ఇంటర్‌వ్యూ వాయిదావేసేవాళ్లమే. విమానాశ్రయంకి కారు పంపేవాళ్లమే' అంటూ ఫణిక్కర్ చింతించాడు. దండేక్కర్ ఆశ్చర్యపోతూ తను టెలిగ్రామ్ ఇచ్చిన విషయం చెప్పాడు. అప్పుడు ఫణిక్కర్ నానా హంగామాచేసి దాన్ని గుమాస్తా ప్రాయాణ్ణలోంచి బయటకితీసి దండేక్కర్‌కి క్షమాపణ చెప్పుకున్నాడు. చేసేదిలేక తను గూడా ఆ నిర్ణయంతో ఏకీభవిస్తున్నట్టు సంతకంపెట్టి టిఏ తీసుకున్నాడు దండేక్కర్. దండేక్కర్ తల్లిదండ్రులు బాపూరోకే. ఇంటర్‌వ్యూపేరు చెప్పుకుని ఇప్పటి క్కైతు సార్లు వచ్చాడు. ఆరోజుతో ఆ అవకాశం పోయినందుకు దండేక్కర్ బాధపడ్డాడు.

ఈకథలో పట్టువిడువని సాలీడు ఫణిక్కర్ అయితే తెగిపోనిదారం రమణ్. దారం తెగివుంటే సాలీడు ఏం చేసును! విసుగు చెందని విక్రమార్కుడు ఫణిక్కర్ అయితే అన్నిసార్లు నో పి గ్గా మోయించుకున్న ప్రేతం రమణ్. అంటే వీరిద్దరి మధ్యలో రమణ్‌కి విసుగొచ్చి వాళ్ళ ఫణిక్కర్ ఏం చేయగలడు! అంటే ఫణిక్కర్ కింత గొప్పవాడో రమణ్ అంత గొప్పవాడు. ఆ విషయం గుర్తించి ఫణిక్కర్ నో అన్నిట్లో పోయాక కూడావుట్టి పెళ్లిచేసాడు. అన్న అనుకున్నదని సెలవిండి. ఈకథలో ప్రాతాన్నములు నల్గురని ప్రజ్ఞావిభాగ్, అన్న ఫణిక్కర్, రమణ్. విధ్యాంతో విసుగెత్తి మధ్యలో పట్టుతేసిన వ్యక్తులు వాడేక్కర్ మరియు దండేక్కర్. వాడేక్కర్‌కూడా తండ్రులో ఎందుకు వేయాల్సొచ్చిందంటే, అతను నిజమైన శీలదైతే పైదేశాలకి పోటంలా తలిసియం అంతులేచ్చి వుండాల్సింది. అతడుకూడా ఇంటలోంచి పెన్నాళ్ళకు దొరికితే తప్పుకుందామని అనుకుంటాడు.

(స్వైరారం: అహోతభూతి అన్నకథ)




# వడ్డించని మనవాళ్ళ కథలు

4

## ఆషాఢ భూతి అన్న కథ

కె.వి.యస్. శర్మ



ఈ కథపేరు తెలుగు సినిమాలో కిటికీ సీనులోలాగా అపార్థాలకి దారితీసేలా వుంది. ఇది ఆషాఢభూతి అనబడు కథ కాదు. ఇది షష్ఠీ తత్పురుష. అంటే ఆషాఢ భూతియొక్క అన్నయ్యకథ. ఆషాఢ భూతి కన్నయ్యలున్నారా అని అడక్కండి. ఉండే ఉంటారు. తాటెక్కువాని తలదన్నువాడు ఎప్పుడూ ప్రపంచంలో ఉండనే ఉంటాడు. ఆషాఢభూతికి సాహిత్యంలో ఒక విశిష్టస్థానం ఉంది. నమ్మించందే మోసం చెయ్యలేవు అన్న సూత్రాన్ని ప్రచారంలోకి తెచ్చిన ఘనుడు. దీన్ని ఇంగ్లీషులో కాన్ఫిడెన్సు ట్రిక్కు అనచ్చునేమో గాని నా మటుక్కి నాకు రెండింటిలోను తేడా కన్పిస్తుంది. ఇంగ్లీషుది నమ్మబల్కటం, తెలుగుది నమ్మనడుచుట అంటే నమ్మునట్లు నడుచుకొనుట. అంటే కాన్ఫిడెన్సు ట్రిక్కు ట్రిక్కుమాత్రమే. ఆషాఢ భూతిత్వం ఒక క్రమశిక్షణ. అయితే ఆషాఢ భూతికూడా తను మోసంచేసాక మోసం చేసినట్లు అవతలివాళ్లకి తెలిసిపోనిస్తాడు. వాళ్ల అన్నయ్య తను మోసం చేసినట్టు మోసపోయినవాళ్లకి కూడా తెలియనీయడు. ధర్మరాజులాగా కనిపిస్తాడు. ధౌరవ్‌ఘోష్ కథవింటే ఆషాఢ భూతి అన్న ఎలా ఉంటాడో తెలుస్తుంది.

'బెంగాల్, బెంగాలీలకు, బెంగాలీలు భారతదేశానికి చెందినవాళ్లని' ధౌరవ్ ఘోష్ నమ్ముతాడు. అందరితోను చెప్తాడు. అది అందరికి ధర్మబద్ధంగా కన్పిస్తుంది. అయితే దానిఅర్థం అందరూ అనుకునే దానికీ, ఘోష్ అనుకునేదానికీ తేడావుంది. ఘోష్‌బాబు దగ్గరవాళ్లకి దాంట్లోని గీతా రహస్యం ఇల్లా బోధిస్తాడు. 'బెంగాల్ బెంగాలీలది అంటే, బెంగాల్ ఫర్ బెంగాలీస్ అన్నమాట. అంటే బెంగాల్‌లో బెంగాలీలు మాత్రమే ఉండాలని అర్థం. బెంగాలీలు భారతదేశానికి చెందినవాళ్లు అంటే బెంగాలీస్ ఆర్ ఇండియన్స్ అని అర్థం. అంటే ఏమిటన్నమాట బెంగాలీలు భారతీయులు కనుక భారతదేశంలో ఎక్కడైనా వుండొచ్చు అని అర్థం. పైగా బెంగాల్లో మేధావులధికం. అంతమంది మేధావులు బెంగాల్లో అనవసరం. మిగిలినదేశం గొడ్డుపోయింది, అందుకని మనదేశంలో నలుమూలలకి బెంగాలీలు వెళ్లాలి. ఇది నేను మామూలుగా అనే మాటల్లో అర్థం' అయితే చుట్టూఉన్న అమాయకులకి బెంగాలీలు భారతదేశానికి చెందినవాళ్లు అనడంలో ఘోష్‌బాబు తాలూకు దేశభక్తి కనిపిస్తుంది.

ఘోష్‌బాబు వింధ్యపర్వతాలకి దక్షిణ భాగాన్న ఉన్న విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్. ఆయన సబ్జెక్టు సైకాలజీ. ఆయనున్న డిపార్టుమెంటు హ్యూమానిటీస్. ఆయనా యూనివర్సిటీలో జేరిన కొద్ది రోజులకి పూర్వం ఆయన కలకత్తాలో ఉండగా ఆయన దగ్గర పన్చేసిన గోషాల్ ప్యూన్ కింద చక్రవర్తి టైపిస్టు కింద గుహా లెక్చరల్ కింద ఈ యూనివర్సిటీకి తరలి రావటం కేవలం కాకతాళీయంగా జరిగింది.

ఘోష్‌బాబుకి మామూలుగా తలనొప్పి రాదు. అటువంటిది ఆ డిపార్టుమెంటులో నరసింహారావు జేరాక ఆయనకి తలనొప్పి తరుచుగా వస్తోంది. నరసింహారావు సినలైన పొగరుబోతు తెలుగుబిడ్డ. అతనికి తైరు కొట్టడంలాంటి శతబిషలు పనికిరావు. 'యూ హావ్‌మచ్' అంటే 'యూ హావ్ మచ్' అని ఎవరితోనైనా షడన్‌గా పోట్లాటేసుకోగల్డు. ఒక్క వాక్యంలో చెప్పాలంటే ఇలస్ట్రేటెడ్ వీక్లీలో వరాహగిరి

చింకటగిరిగారి గురించి వ్రాస్తూ తెలుగు వాడి గురించి వ్రాసిన వాక్యం ఉదహరించ వచ్చు. అదేమిటంటే 'తెలుగువాడికి వాద వంటే ఎంత ఇష్టం అంటే ఇతర్లకి వాద నలో పాయింటు వదులుకోడంకంటె రాష్ట్రంలో భాగం వదులుకుంటాడు' అని. నరసింహారావు, డిపార్టుమెంటులో రిసెర్చి చేయడం అయినా మానుకుంటాడు కాని ఘోష్‌బాబుతో వాదించే అవకాశం వదులు కోడు. పైగా తనది కామర్సని అందులో ఘోష్‌బాబుకి ఏ అంటే డప్ రాదని అందరితో చెప్తాడు. ఒకసారి ఘోష్‌బాబు, నరసింహారావుకి అతగాడు వ్రాసిన రిసెర్చి పేపరుమీద తన పేరు కూడా పెట్టాలని సూచించాడు. 'నా పేపరుకు పెట్టిన టైటిల్ కూడా నీ కర్థంకాదు కదా నీ పేరెల్లా పెట్టను' అని అడిగాడు నరసింహా రావు. 'మిగిలిన ప్రొఫెసర్ల కర్థం అవు తోందనే మిగిలిన డిపార్టుమెంట్లలో వాళ్ల స్టూడెంట్లు పేర్లు పెడుతున్నారా అల్లాగే ఇదీను' అని ఘోష్ ధర్మంగా మాట్లాడాడు. నరసింహారావు వినలేదు. పైగా ఘోష్ ఇల్లా తన్నడిగాడని అందరితో చెప్పాడు. అదెవరూ నమ్మలేదు సరికదా, అందరు 'నరసింహారావు ఒక పొగరుబోతు ఇవాళ ఘోష్‌లాంటి ధర్మరాజునే అన్నవాడు రేపు మన్నెన్ని మాట లంటాడో కదా!' అనుకున్నారు. అందరికి నరసింహారావులో నచ్చని విషయం అతడందరిని మూడోపురుషతో 'వాడు వీడు' అంటాడు. మరి ఇల్లాంటివాడు డిపార్టు మెంటులో ఉంటే ఘోష్ తలకాయకి నొప్పిరాక, కిరీటం వస్తుందా!

ఇల్లావుండగా ధీరన్‌ఘోష్ అన్న కూతురుకి రొమేణ్‌రోయ్‌తో పెళ్లయింది. రొమేణ్ పెళ్లయ్యాక ఘోష్ బాబుదగ్గర పి. హెచ్. డి. చెయ్యడానికి జేరాడు. రొమేణ్‌కి వాళ్ల పినమావ అయిన ధీరన్‌కి సిగిరెట్లు కాల్చే అలవాటుంది కనుక వాళ్లిద్దరూ రిసెర్చి పేపరు వ్రాద్దామని రాసుకుంటే యాష్‌ట్రేలనిండా బూడిద రాలింది. అందుకని నరసింహారావుతో జాయింట్ రిసెర్చి చేస్తామన్నారు. నరసింహా రావు పట్టించుకోలేదు. 'నువ్వు అందరి లోను ఒకడివి అనుకోవాలి అంతేగాని విడిగా వుండరాదు.' అని ఘోష్‌బాబు కేకలు వేసాడు. ఈమాటా ధర్మంగానే వుందన్నారు డిపార్టుమెంటులో అందరు. అందరిలోను నేను ఒకడిగా వుండటం అంటే నాపేపర్ల మీద మీపేర్లు పెట్టడమే కనుక విడిగానే వుంటా'నన్నాడు నరసింహారావు. అని రెండు పేపర్లు తన ఒక్కడి పేరూపెట్టి ఫారిన్ జర్నల్స్‌లో అచ్చేసాడు. పైగా టైపుచేసిన రామస్వామిని, పోస్టుచేసిన దొరస్వామిని 'నాకు ఇంతో అంతో సహాయం చేసింది మీరే' అంటూ ఘోష్ వింటుండగా మెచ్చు కున్నాడు. దాంతో ఘోష్‌కు చలిజ్వరం వచ్చినంత పనైంది.

ఇల్లా కొరకరాని కొయ్యలాగా తయా రైన నరసింహారావుతో ఘోష్‌బాబు బాధ పడుతున్న రోజుల్లో ఆ డిపార్టుమెంటులో మధురవాసి రామనాథన్ పి. హెచ్. డి. కి జేరాడు. అతను వచ్చిన ఆర్నెల్లలో తన పేరుకి, ధీరన్‌ఘోష్ పేరు, రొమేణ రాయి పేరు జోడించి రెండు పేపర్లు ఇండియన్ జర్నల్సులో అచ్చేసాడు. అందు కని నరసింహారావు, రామనాథన్ కనిపించ గానే 'ఈమధ్య బజార్లో వెన్నంతా నువ్వే కొంటున్నావుట' అనో 'ఈమధ్య నువ్వొ చ్చాక ఘోషుబాబు బట్టతల నిగనిగ లాడుతోంద'నో అనేవాడు. దానికి తెలివైన రామనాథన్ నేను కూడా నీఅంత తెలివైన వాడినైతే బటర్ రాయాల్సిన అవసరం వుండకపోను. మెరిట్ లేనప్పుడు బటరేగతి. అయినా ప్రొఫెసర్ అంటే ఎవరు? డిపార్టు మెంటుకి వాచ్‌డాగ్. కుక్కకి బిస్కెట్లు వేస్తే విశ్వాసంతో తోకాడించి మనల్ని లోపలికి పోనిస్తుంది. ప్రొఫెసర్‌కి పేపర్లు పడేయడం అల్లాంటిదే.' అని ఇటు నరసింహారావుతో జోకులేసి అటు ఘోష్ బాబుతో నరసింహారావుకి ఆయనంటే గౌరవం లేదని చెప్పేవాడు తెలుగు వాడికి పొగడ్డం ఎంత ఇష్టంలేదో పొగిడించుకోడం అంతష్టం. అందుకని నరసింహారావు, రామ నాథన్ పొగడ్తలకి పొంగిపోయేవాడు.

ఉన్నట్టుండి డిపార్టుమెంటులో మూడో ప్రణాళికలో రెండు వుద్యోగాలు సాంక్ష నయ్యాయి. ఒకటి. లెక్చరర్ ఉద్యోగం. రెండోది ఎసోసియేటు లెక్చరర్ వుద్యోగం. లెక్చెరరుద్యోగం ఘోష్ న్యాయంగా రొమేణ్ కివ్వాలి. ఎసోసియేటు లెక్చెరర్ అంత న్యాయంగాను రామనాథన్ కివ్వాలి! కాని ఈ విషయం నరసింహారావు పొల్చుకున్నా డంటే, ఊరంతా చాటించి తన వ్రేళ్ళ కద్దు తగుల్తాడు. అందుకని నరసింహారావు ఏం జరుగుతోందో పసి గట్టకుండా ఏం చెయ్యాలో అని ఆలో చిస్తూ తలనొప్పి తెచ్చుకుని తలకట్టు కట్టుకుని పడుక్కున్నాడు. పడుక్కొని కళ్లు మూసుకున్నాడు. కళ్లుమూసుకున్నా నిద్ర పట్టలేదు. అందుకని కళ్లు తెరుచు కుని పడుక్కున్నాడు. అప్పుడు ఆయనకి ఆడుకుంటున్న ఒరుణ్, నామితలు కనిపిం చారు. వాళ్లు ఆయన పిల్లలు. నామిత రసగుల్లాలు తింటోంది. ఒరుణ్ ఉన్నట్టుండి, నామితాని ఆటలో 'నీగొలుసు తిననా' అని అడిగాడు. నామితా 'తిను' అంది. అప్పుడు ఒరుణ్ ఆ గొలుసు తీసు కుని తిన్నట్టు నటించి వెనక్కిచ్చేసాడు. ఆపైన 'నీ బొమ్మతిననా' అని అడిగి తీసుకుని తిన్నట్టు నటించి వెనక్కిచ్చాడు. మూడోసారి 'నీ రొసగుల్లాలు తిననా' అని అడిగాడు. బహుశహ ఇందాకటి లాగానే ఉత్తిఉత్తినే తిని ఇచ్చేస్తాడుకదా అని నామిత ఇచ్చింది. ఈసారి ఒరుణ్ నిజంగా తినేసాడు. నామితా ఏడవటం మొదలు పెట్టి ఘోష్‌తో చెప్పింది. ఒరుణ్ చెల్లెలు తినమంటేనే తిన్నానంటాడు అన్నయ్య ఉత్తుత్తినే తింటాడనుకున్నా నంటుంది నామిత. ఘోష్ పెళ్లాన్ని పిలిచి నామితకి మళ్లీ రసగుల్లాలు ఇప్పించాడు. దాంతో పిల్లలు స్నిమితపడ్డారు. ఘోష్ ఒరుణ్ చేసిన కాన్పిడెన్సు ట్రిక్కు ధర్మమా అధర్మమా అని ఆలోచించలేదు. అది ధర్మంగా కనిపిస్తోందా లేదా అని ఆలో చించి కనిపిస్తోందని నిర్ణయించుకుని వేలెడి వెధవ అంతా బాగా మోసం చెయ్యగా లేంది నేను అంతకంటె బాగా చెయ్యలేనా అనుకుని లేచాడు పక్కమీదనుంచి. లేచేసరికి తలనొప్పి పోయింది.

తలనొప్పి పోగానే లేచి వైస్ ఛాన్స్‌లర్ దగ్గరకి వెళ్లాడు. వెళ్లి కొలకత్తానుంచి ఛాటర్జీని ఎక్స్టర్నల్ ఎక్స్‌పర్టుగా ఇంటర్ వ్యూ రోజున తెప్పిస్తే బావుంటుందని చెప్పాడు. తరువాత తన డిపార్టుమెంటుకు వెళ్లి ప్రత్యేకించి నరసింహారావును పిలిచి, 'నువ్వు డిపార్టుమెంటులో ఉన్న అందరి లోకీ సీనియర్ రిసెర్చి స్కాలర్‌వి, తెలివైన వాడివి కనుక లెక్చెరర్ జాబ్‌కు అప్లై

## కావలెను


మా సాహిత్యపోటీల కేష్ రశీదులు అమ్ముటకు ప్రతి పట్టణములోను కమీషన్ పద్ధతిపై ఏజంట్లు కావలెను మాచే ప్రచురించబడు గైడ్స్‌కు విమర్శకులు కావలెను అభిరుచి ఉన్నవారు మమ్ములను సంప్రదించండి

సుగుణా ఎంటర్‌ప్రయిజెస్

(రిజిష్టర్డ్)

Opp మేజిస్ట్రేట్ కోర్టు, కాకినాడ-1




# వడ్డించే మనవాళ్ల కథలు

చెయ్యి. అది నీకు ఖాయం' అని చెప్పాడు. పొగరుబోతు నరసింహారావు పొంగిపోయాడు. ఆ పైన ఘోష్ మరీ అంత చెడ్డవాడు కాదు, నిజమైన మెరిట్‌ని పోల్చుకోగల్గు అనుకున్నాడు. అందుకనే ఘోష్ రామణ్‌ని రామనాధన్‌ని కూడా చెరో రాయి విసరమన్నాడని తెలిసినప్పుడు, 'అందులో తప్పేముంది, విజయలక్ష్మి ఎవర్ని వరించినా వరించచ్చు. 'అందరికి సమానమైన అవకాశ మున్నప్పుడు ఒకవేళ లేనప్పుడుకూడా అందరు అప్లైచేసి ఛాన్సు తీసుకోడం ధర్మం. అప్లై చెయ్యమని చెప్పడం ఘోష్ ధర్మం' అని నరసింహారావు అన్నాడు. ఈ విషయం తెలిసి ఘోష్ నవ్వుకున్నాడు.

ఛాటర్జీ సెలక్షన్ బోర్డులో వుండటానికి ఒప్పుకున్నాక ఘోష్‌బాబు మళ్లీ వైస్ ఛాన్సలర్ దగ్గరకివెళ్ళి 'మా అన్నగారి అల్లుడు రోమణ్ కూడా ఉద్యోగానికి అప్లై చేసాడు. అందుకని నేను సెలక్షన్‌బోర్డులో ఉండటం ధర్మం కాదు. అందుకు మా డిపార్టుమెంటులో రీడర్‌గావున్న డా. కామేశ్వర శాస్త్రిగారు నా బదులు ఇంటర్‌వ్యూనాడు కమిటీలో వుంటారు. మీరు ఆ విధంగా కామేశ్వర శాస్త్రిగారికి కాయితం పంపవలసింది.' అంటూ వినయంగా కోరాడు. వైస్ ఛాన్సలర్ ధొరవ్ ఘోష్ ధర్మబుద్ధికి సంతోషించాడు. అయితే పూర్ వైస్ ఛాన్సలర్‌కి తెలియని విషయం ఏమిటంటే ఇంటర్‌వ్యూ బోర్డులో ఛాటర్జీ ఉన్నా ఘోష్ ఉన్నా ఒకటేనన్న విషయం ఆ విధంగా అషాడుభూతి కన్నయ్య అయిన ధొరవ్‌ఘోష్ వైస్‌ఛాన్సలర్ పోల్చుకోలేని విధంగా ఆయన్ని మోసం చేసాడు.

వైస్ ఛాన్సలర్ నుంచి డా. శాస్త్రికి కాయితం రావటానికి వారంరోజులు పట్టింది. ఈ వారంరోజులు రోజూ ఘోష్‌బాబు నరసింహారావుని పిల్చి 'నీ వర్కేమిటి, నీ పేపర్లేవి' అని ప్రశ్నలు వేసేవాడు. మామూలుగా అయితే నరసింహారావు 'నీ కెందు' కనునుకాని నీ గురించి నేను ఇంటర్వ్యూనాడు వైస్ ఛాన్సలర్ గారితో చెప్పడానికి నీ వర్కుగురించి నాకు తెలియాలి కదా' అని ఘోష్ అంటే నరసింహారావు నమ్మాడు. అయితే ఈ సమాచారం అంతా సేకరించిన ఘోష్, తన అన్నగారు కొంకత్తా వెళ్తుంటే, వో డ్రై జిన్ బాటిల్ ఛాటర్జీకి పంపి, రోమణ్‌ని వో కంట కనిపెట్టుండమని, నరసింహారావు స్ట్రాంగ్ పాయింట్లు ఫలానా ఫలానా కనుక వాటి జోలికి పోవద్దని కబురుపెట్టాడు.

ఇంటర్‌వ్యూలు వో వారంరోజు లున్నాయనగా డా. శాస్త్రి ఘోష్ దగ్గరకొచ్చి 'నేను సెలక్షన్‌బోర్డులో ఉండటం ఏమిటి మీరుండాలిగాని' అని ఇదైపోయాడు. ఆయనకి తన సబ్జెక్టు తన రిసెర్చేకాని ప్రపంచం పోకడ తెలియదు. ఆయన్తో ఘోష్ 'చూడండి రోమణ్‌రాయి నిజంగా తెలివైనవాడు. అతను నా కల్లుడయిన పాపానికి అతని కుద్యోగం రాకపోవడం నా కిష్టంలేదు. నేను సెలక్షన్ బోర్డులో వుంటే ఇస్తే 'నావాడు కనుక ఇచ్చా' నంటారు, రోయి డిసర్వింగ్ కాకపోతే ఏబాధా లేదు. కాని అతను డిసర్వింగ్. అల్లాంటప్పుడు చూడ్డానికి బావుండదని నేనతనికి వుద్యోగం ఇవ్వకపోతే అతనికి అన్యాయం చేసినవాడి నవుతాను. అదే మీరున్నారనుకోండి మీరు రోయి డిసర్వింగైతే ఇస్తారు. లేకపోతే మానేస్తారు' అంటూ ధర్మపన్నాలు చెప్పాడు. ఇందుతో రెండు పనులు చేసాడు. ఒకటి రామణ్ రాయి డిసర్వింగ్ సుమా అని డా. శాస్త్రి మనస్సులో వోమూల ముద్రవేయటం; రెండోది 'నువ్వు నరసింహారావుకి వుద్యోగం ఇస్తే తెలుగువాడు తెలుగువాడికి వుద్యోగం ఇచ్చుకున్నాడని అందరు అనుకుంటారు జాగ్రత్త' అని డా. శాస్త్రి పిరికి విత్తనం వేసాడు. ఈ బీజం వేసినప్పుడు పోల్చుకోడం కష్టం. అది పెద్దదయ్యాక అంటే చెట్టయ్యాక విత్తనం ఎల్లావడిందో పోల్చుకోడం కష్టం] ఘోష్ సైకాలజీలో డిగ్రీ వున్నవాడని గుర్తు చేయడం అనవసరం అనుకుంటాను. డా. శాస్త్రి డిగ్రీ ఎకనామిక్స్‌లో. డా. శాస్త్రి ఘోష్ ధర్మబుద్ధికి జోహార్లు అర్పించాడు.

నరసింహారావుకి ఘోష్‌బాబు ఇంటర్‌వ్యూనాడు కుర్చీలో ఉండడని తెలియగానే ఆయన దగ్గరకు పరిగెత్తాడు. ఘోష్‌బాబు 'రోమణ్ కూడా అప్లైచేసాడా నేను కమిటీలో ఉండి అతనికి వుద్యోగం ఇవ్వకపోతే మా అన్నయ్యకి ఆయన కూతురికీ, రోమ

కకి కోపాలు వస్తాయి అంటే కుటుంబ లహాలు వస్తాయి అందుకని రెండోసారి ఆలోచించి సెలక్షన్ బోర్డులోంచి తప్పు కున్నాను. నా బదులు డా. శాస్త్రి నుండ మన్నాను. ఆయన తెలుగాయనేకదా! నువ్వెళ్ళి మాట్లాడు' అన్నాడు. అందులో 'మీ తెలుగాయనే కదా' అన్న బ్లాక్‌మెయిలుంది. నరసింహారావుకి తైరుకొట్టడం నా కుద్యోగం వచ్చేలా చూడండని ముష్కెత్తటం లాంటివి నామోషి. ఘోష్ విషయంలో ఆయనంతట ఆయన పిల్చి అడిగాడు. డా. శాస్త్రి తన్ని పిలవకపోతే!? అందుకని 'మీరే డా. శాస్త్రితో చెప్పండి' అన్నాడు. దానికిఘోష్ 'నేను ఆయన్తో నీ విషయం ఎప్పుడో చెప్పాను' అన్నాడు.

నరసింహారావు డా. శాస్త్రి దగ్గరకి వెళ్ళటానికి సంశయించాడు. వెళ్తే తెలుగువాడు తెలుగువాడు లాలూచి పడుతున్నారని అనుకుంటారేమోనని భయపడ్డాడు. రామశోను, రామనాథన్‌లు వెళ్ళి డా. శాస్త్రిని వెళ్ళి చూసారని తెలిసినప్పుడు, 'అల్లా వెళ్ళి చూడాల్సిన అవుసరం నాకు లేదు. నాకు మెరిట్‌వుంది' అని అనుకుని వెళ్లడం మానేసాడు. మిగిలిన ఇద్దరు వెళ్ళి నరసింహారావు వెళ్ళకపోటం పొగరుబోతు తనంగా కన్పించింది డా. శాస్త్రికి.

ఇంటర్‌వ్యూనాడు రోయ్ మొదటివాడు. రోయ్ ఇంకా గదిలోకి రాకుండానే ఛటర్జీ ప్రశంస మొదలుపెట్టాడు. తను రోయ్ పబ్లిష్‌చేసిన పేపర్లు చూసానన్నాడు. అవి బ్రహ్మాండమైనవన్నాడు. రోయ్ పేరు తెలియని వాళ్ళు సైకాలజీఫీల్డులో లేరన్నాడు. ఆపైనా రోయ్‌ని రానిచ్చి చాలా సులభమైన ప్రశ్నలు వేసాడు. రోయ్ అన్నింటికీ సమాధానాలు చెప్పాడు. ఛొటర్జీ మొహం మీదే నిర్మొహమాటంగా 'పాటాష్' అని మెచ్చుకున్నాడు. తరువాత నరసింహారావుని పిల్చారు. అతన్ని ఛొటర్జీ తనకికూడా జవాబు తెలియని ప్రశ్నలు వేసాడు. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ. నరసింహారావు 'టుబులుకటుండి ఛొటర్జీ ఇటుంటే నరసింహారావు ఛటర్జీకి ఏమీ రాదని ఋజువు చేయగలడు. భారతదేశంలో ఇంటర్‌వ్యూల నేవి అయిష్టులను తీసిపారేయడానికి పెట్టినవి లేకపోతే అయిదు నిమిషాలనుంచి అర్ధ గంటలో అవతలివ్యక్తికి విలువ కట్టడం సంభవమా? ఇంటర్‌వ్యూలో అడిగిన ప్రశ్నలకి సమాధానం చెప్పలేకపోయినా వాడికి ప్రపంచంలో మిగిలిన అన్నివిషయాలు తెలిసినప్పుడు వాడిని అసమర్థుడనడం న్యాయమా! ఈ ప్రశ్నలు డా. శాస్త్రికి కలిగాయి, అందుకని ఆయన నరసింహారావు బయటికి వెళ్ళాక నారాసింహారావ్ గురించి ఛొటర్జీ చెత్త మాట్లాడుతూవుంటే డా. శాస్త్రి అతనికి ఫారిన్ జర్నల్స్‌లో పబ్లికేషన్స్ ఉన్నాయన్నాడు. దానికి ఛొటర్జీ, ఘోష్ రొబీంద్రొనాథ్ టాగోర్‌లాగా దేశభక్తుడని అందుకని రోయ్‌ని పేపర్లు ఫారిన్ జర్నల్స్‌లో అచ్చేయనిచ్చి వుండడని పంపితే అవి అచ్చయ్యేవేనని అన్నాడు. డా. శాస్త్రి నరసింహారావ్‌ని అడిగిన ప్రశ్నలు రోయ్ నడిగివుంటే రోయ్ చెప్పగలిగి ఉండేవాడు కాదని నరసింహారావు పొగరుబోతైనా అతన్ని తను చాలా కాన్ఫరెన్సుల్లో విన్నాడని అతను చాలా తెలివైనవాడని డా. శాస్త్రి అన్నాడు.

రాజీ పద్ధతిలో వైస్‌ఛాన్సలర్ లెక్చెరర్ వుద్యోగం రోయ్‌కి, అసోసియేట్ లెక్చెరర్ వుద్యోగం నరసింహారావుకి ఇస్తానన్నాడు. ఆయన, డా. శాస్త్రి అదే డిపార్టుమెంటు వాడవడంచేత ఆయనకి కొన్ని ప్రెజ్యుడిసెస్ వుండొచ్చునని, ఛొటర్జీ అభిప్రాయాలు నిష్పక్షపాతంగా వుండటాని కవకాశం ఎక్కువని అనుకున్నాడు. అందుకని నరసింహారావుని పిల్చి 'ఎసోసియేట్ లెక్చెరర్‌కి నిన్ను కన్‌సిడర్‌చేస్తే నువ్విష్టపడతావా?' అని అడిగాడు. అతను [illegible] అందుకని రామనాథన్‌ని పిల్చి అదేప్రశ్న అడిగాడు వైస్‌ఛాన్సలర్. ఈ ఎసోసియేట్ లెక్చెరర్ జాబ్‌లో ఛొటర్జీకి, డా. శాస్త్రికికూడా ఇంటరెస్టు లేదు. అందుకని వాళ్ళుమాట్లాడలేదు. రామనాథన్ పడ్తానని చెప్పాడు.

రామశోరోయ్ లెక్చెరర్ రామనాథన్ ఎసోసియేటు లెక్చెరర్, అయ్యాడు. విసుగెత్తిన నరసింహారావు పైదేశాలకి అప్లై చేసి విదేశంలో అసిస్టెంటు ప్రొఫెసరుద్యోగం సంపాదించి వెళ్ళిపోయాడు.

అయితే ఈ మొత్తంకథలో వైస్ ఛాన్సలర్, డా. శాస్త్రికూడా ఘోష్‌బాబు తమని మోసం చేసాడని పోల్చుకోలేదు. ఆఖరికి నరసింహారావుకూడా, తను ఇంటర్‌వ్యూలో బాగా చెయ్యకపోడంచేత తనకి లెక్చెరర్ వుద్యోగం రాలేదని అనుకున్నాడు. అతన్తో డా శాస్త్రి 'నీ గురించి నేను ఫయిట్ చేసాను అందుకని వాళ్ళు నీకు కనీసం ఎసోసియేట్ లెక్చెరర్ వుద్యోగం అయినా ఇవ్వటానికి ఒప్పుకున్నారు' అని చెప్పినప్పుడు నరసింహారావు ఘోష్‌బాబు తనగురించి డా. శాస్త్రికి చెప్పడంచేతకదా ఆయన తనిగురించి ఇంటర్‌వ్యూలో పట్టుపట్టాడు అని ఘోష్‌పట్ల నరసింహారావు కృతజ్ఞతాభావం పెంచుకున్నాడు. అందులో ఎవరికి పూర్తి నిజం తెలియనందువల్ల అందరు ఘోష్‌బాబుని ధర్మరాజన్నారు.

అందుకనే ఆయన ఆషాఢభూతి కన్నయ్య అవుతాడు.

(అయిపోయింది) ●

